జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 353 విశాఖపట్నం | బుధవారం 07 సెప్టెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

# నెరవేరిన దశాబ్దాల స్వప్నం

## నెల్లూరు సంగం బ్యారేజీని జాతికి అంకితం ఇచ్చిన జగన్

నెల్లూరు : జిల్లావాసుల దశాబ్దాల స్వప్నం నెరవేరింది. జిల్లాలో పెన్నా నదిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బరాజ్‌ను ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే, సంగం బరాజ్ వంతెనను కూడా ప్రారంభించారు. బరాజ్ వద్ద ఏర్పాటుచేసిన వైఎస్సార్, గౌతమ్‌రెడ్డిల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ బరాజ్ ప్రారంభంతో దాదాపు 3.85 లక్షల ఎకరాలను సాగు నీరు అందనున్నది. నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్న సీఎం జగన్.. మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బరాజ్‌ను ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపాటి కుటుంబసభ్యులు, పలువురు జిల్లా



మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య జగన్ కొబ్బరికాయ కొట్టి బరాజ్‌ను ప్రారంభించారు. అనంతరం పెన్నానదికి హారతినిచ్చారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా 2006 మే 28న సంగం బరాజ్ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2008 లో పనులు ప్రారంభమై.. శరవేగంగా కొనసాగిన పనులు వైఎస్సార్ హఠాన్మరణంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. 2014 లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం హయాంలో ఈ బరాజ్ పనులు నత్తనడకన సాగాయి. సంగం బరాజ్ ప్రారంభంతో పెన్నాడెల్టాలోని 2.47 లక్షలు, కనుపూరు కాలువ కింద 63 వేలు, కావలి కాలువ కింద 75 వేలు మొత్తంగా 3.85 లక్షల ఎకరాల ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు మార్గం ఏర్పడింది. నెల్లూరు బ్యారేజీ ద్వారా సర్వేపల్లి, కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల పరిధిలో 99,525 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుంది. అలాగే ఈ బరాజ్ అందుబాటులోకి రావడంతో సాగు, తాగునీటితోపాటు రవాణా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినట్లయింది. బరాజ్‌ల ద్వారా వరదను సమర్థంగా నియంత్రించి ముంపు ముప్పు తప్పించేలా మార్గం సుగమం చేసినట్లయింది.



### సంగం బ్యారేజీకి గౌతంరెడ్డి పేరు : జగన్

సంగం బ్యారేజీకి దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరు పెడుతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాలో సంగం, నెల్లూరు బ్యారేజీలను ప్రారంభించిన సీఎం జగన్ అనంతరం మాట్లాడుతూ అన్ని సమస్యల్ని అధిగమించి సంగం, నెల్లూరు బ్యారేజీలను పూర్తి చేశామన్నారు. వైఎస్ చొరవ వల్లే ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభమైందన్నారు. 2008లో సంగం బ్యారేజీ పనులు మొదలయ్యాయన్నారు. వైఎస్ మరణం తర్వాత బ్యారేజీల నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. రెండేళ్లలో రూ.300కోట్లకు పైగా ఖర్చు చేసి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేశామని సీఎం జగన్ అన్నారు.

## ఏపీకి ఆరో విడత..
# రెవెన్యూ లోటు

### నిధులు.. 879.08 కోట్లు విడుదల చేసిన కేంద్రం



న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం 14 రాష్ట్రాలకు కేంద్రం రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసింది. సెప్టెంబర్ వాటా కింద మొత్తం రూ. 7,183.42 కోట్లు విడుదల చేయగా, అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ. 879.08 కోట్లు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం రూ. 43,100.50 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రాష్ట్రాలు రూ. 86,201 కోట్లు రెవెన్యూ లోటు కింద అందుకుంటాయని వెల్లడించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 ప్రకారం.. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రెవెన్యూ లోటును ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా లోటును భర్తీ చేయడానికి నిధులు విడుదల చేస్తోంది. అందులో భాగంగా తాజాగా 6వ నెల (సెప్టెంబర్) వాటా కింద మంగళవారం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సెప్టెంబర్ వాటాతో కలుపుకుని ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 5,247.50 కోట్లు అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు రెవెన్యూ లోటు నిధులు అందుకుంటున్న రాష్ట్రాల్లో అస్సాం, హిమాచల్ ప్రదేశ్, కేరళ, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాల్యాండ్, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి.

## మంత్రి బొత్సతో.. సీపీఎస్ ఉద్యోగ సంఘాల భేటీ



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణతో సీపీఎస్ ఉద్యోగ సంఘాల నేతలు భేటీ అయ్యారు. ఓపీఎస్ నుంచి కిందకు రండి, జీపీఎస్‌ను మరింత మెరుగ్గా అమలు చేద్దామని మంత్రి తెలుపగా. ఓపీఎస్ పేరుతో తప్ప, ఏ ప్రతిపాదనను అంగీకరించబోమని సీపీఎస్ ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి. జీపీఎస్‌పై మీకున్న అభ్యంతరాలు తెలియచేయాలని మంత్రి బొత్స కోరారు. మరోసారి చర్చల్లోనూ మంత్రి బొత్స జీపీఎస్ ప్రస్తావన తీసుకువచ్చారు.

# పోలవరంపై సుప్రీం కోర్టులో విచారణ



ఢిల్లీ, : పోలవరంపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. పోలవరం ప్రాజక్టు నిర్మాణం వల్ల తమ రాష్ట్రాల్లో ముంపు సమస్యలు వస్తున్నాయని ఒడిశా , ఛత్తీస్‌ఘడ్, తెలంగాణకు చెందిన పలువురు వ్యక్తులు, సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రాజక్టుకు ఇచ్చిన పర్యావరణ అనుమతులు ఉల్లంఘించి నిర్మాణం చేపట్టారని, ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా విస్తరించారని ఆ మూడు రాష్ట్రాలు ఆరోపించాయి. రాష్ట్రాలు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన అనుమతులకు, ప్రాజక్టు నిర్మాణానికి పొంతన లేదని ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలు పేర్కొన్నాయి. పర్యావరణ అనుమతులపై పునః సమీక్ష చేయాలని మూడు రాష్ట్రాలు కోరాయి. పోలవరం నిర్మాణం వల్ల భద్రాచలం ఆలయం ముంపుకు గురవుతుందని బీజేపీ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అన్ని పిటిషన్లు కలిపి జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ విషయంలో వాస్తవాలతో కూడిన నివేదిక అందించాలని కేంద్ర జలశక్తి శాఖను ధర్మాసనం ఆదేశించింది. అదే విధంగా... కేసుకు సంబంధించి అదనపు సమాచారంతో కూడిన పత్రాలు సమర్పించేందుకు అవకాశం కల్పించాలని ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలు ధర్మాసనాన్ని కోరాయి. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతిస్తూ.. కేసు తదుపరి విచారణ డిసెంబర్ 7కు వాయిదా వేసింది.

## కాకినాడలో అస్వస్థతకు గురైన 30మంది విద్యార్థులు



కాకినాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడలో 30మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వలసపాకల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 30మంది విద్యార్థులు కళ్లు తిరిగి పడిపోయారు. స్కూల్ దగ్గరలో ఫ్యాక్టరీలు ఉండడం వల్ల వ్యర్థాల దుర్వాసనకు ఊపిరాడక విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 5,6 తరగతుల పిల్లలు క్లాస్ రూమ్ లోనే కళ్లు తిరిగి పడిపోయారు. విద్యార్థులను వలసపాకల సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## మైత్రీబంధమే పరిష్కారమార్గం: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా



న్యూఢిల్లీ : స్నేహంతోనే ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని, భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య అటువంటి బంధమే కొనసాగుతోందని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా తెలిపారు. ఇరుదేశాల ప్రజల అభివృద్ధి ఆకాంక్షతో సమైక్యంగా ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం నాడు భారత్‌కు విచ్చేసిన ఆమె తొలిరోజు ప్రధానమంత్రి నరేంద్రమోడీతో భేటీకావడంతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం తమ కర్తవ్యమని చెప్పారు. ఈ సమస్యలన్నిటిపైనా ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయని, భారత్-బంగ్లా సత్సంబంధాలతో దక్షిణాసియా అంతటా ప్రజలకు మెరుగైన జీవనం లభిస్తుందని, ఇదే తమ ముందున్న కర్తవ్యమని ఆమె తెలిపారు. (మిగతా 2లో..)

## భారత్‌లో పర్యాటకానికి పుష్కలమైన అవకాశాలు..
### టూరిజానికి ఈశాన్యం స్వర్గధామం: కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ, : భారతదేశంలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు మంగళవారం ఢిల్లీలో జరిగిన 'హిందుస్థాన్ టైమ్స్ టూరిజం కాంక్లేవ్'లో ఆయన మాట్లాడుతూ.. భిన్న సంస్కృతులకు, భిన్న సంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృతమైన అవకాశాలున్నాయన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం, సాంస్కృతిక పర్యాటకం, వైద్య పర్యాటకం, అడ్వెంచర్ టూరిజం ఇలా భారతదేశంలో వివిధ రకాల పర్యాటకాల అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో ప్రైవేటు రంగం కూడా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. (మిగతా 2లో..)

## భారత్ బయోటెక్ నాజల్ వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి అనుమతి



న్యూఢిల్లీ : భారత్ బయోటెక్ రూపొందించిన నాజల్ వాక్సిన్ (ముక్కులో వేసే చుక్కల మందు) అత్యవసర వినియోగానికి అనుమతి లభించింది. వ్యాక్సిన్ తయారీ, వినియోగానికి నైట్రిక్ ఆక్సైడ్ నాజల్ స్ప్రే కోసం డ్రగ్స్ క్రంటోల్ ఆఫ్ ఇండియా నుండి ఆమోదం పొందిందని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. పేజ్ 3 క్లినికల్ ట్రయల్స్‌లో ఈ వ్యాక్సిన్ కరోనా వైరస్ లోడ్ 24 గంటల్లో 94 శాతం తగ్గించగా, 48 గంటల్లో 99 శాతానికి తగ్గించిందని ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద వయస్సుల వారి చికిత్స కోసం ముంబయికి చెందిన గ్లెన్‌మార్క్ సానొటైజ్ సంస్థ భాగస్వామ్యంలో ఫిబ్రవరిలో దేశంలోనే మొదటి నాజల్ స్ప్రే (ఫాబిస్ప్రే) తయారీని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే దేశంలోనే అనుమతి పొందిన మొదటి నాజల్ వ్యాక్సిన్ ఇదే కావడం గమనార్హం. నియమిత పరిమితుల మధ్య పెద్దలు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించవచ్చని మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ సైన్స్ అధ్యయనం, అభివృద్ధి, మానవవనరులను సమృద్ధిగా వినియోగించుకుంటుందని అన్నారు.



# జవసత్వాలు నింపనున్న భారత్ జోడియాత్ర

**డా. యం. సురేష్ బాబు, అధ్యక్షులు, గౌతమ్ బుద్ధ అభివృద్ధి సమాఖ్య**

సామజిక సామరస్యాన్ని బలోపేతం చేయడం మరియు రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టింది. ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల బ్రతుకులు చిన్నాభిన్నమైపోయాయి. క్లిష్ట పరిస్థితుల్లో దేశప్రజలభద్రతకు భరోసా లేకుండా పోయింది. లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొంటున్న ఈ యాత్రలో పాల్గొంటున్నారు. 80 ఏళ్ల క్రితం ఇదే రోజున మహాత్మా గాంధీ నాయకత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఐదేళ్ల తర్వాత ఈ ఉద్యమం భారతదేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిందని ఆయన అన్నారు. భారతదేశం అంతటా ఐక్యతా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి మరియు స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ యొక్క మొదటి పాన్-ఇండియన్ మార్చ్‌ను గుర్తించడానికి ఉద్దేశించిన ప్రతిష్టాత్మక యాత్ర. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ "ఇది సైద్ధాంతిక యుద్ధం. కాంగ్రెస్ సిద్ధాంతం మాత్రమే దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తుంది. కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే భారతదేశాన్ని రక్షించగలరు. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలతో కలిసి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను ఓడిస్తుంది. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పౌర సమాజ సంస్థల ప్రతినిధులతో సంభాషించారు. దాదాపు వందకు పైగా పౌర సమాజ సంస్థలు స్వచ్ఛంధ సంస్థలు ఇందులో భాగస్వామ్యం కావడం ఆలాగే మీడియా ప్రతినిధులు, రిటైర్డు ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లుమరియు శాస్త్రవేత్తలు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ ఏడవ తేదీన శ్రీకారం చుట్టనున్న 'భారత్ జోడో యాత్ర' కన్యాకుమారిలో మొదలై కశ్మీర్‌లో పూర్తికానుంది. ఇందులోభాగంగా దేశంలోని 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల గుండా ఏకంగా 3,570 కిలోమీటర్ల పొడవునా ఈ యాత్ర దిగ్విజయంగా కొనసాగనుంది. 'కలిసి నడుద్దాం..దేశాన్ని కలిపి ఉంచుదాం (మిలే కదమ్.. జుడే వతన్)' నినాదంతో సుదీర్ఘంగా ఐదు నెలలపాటు ఈ ప్రజాఉద్యమం ముందుకు కొనసాగుతుంది. ఏకధృవ సామాజిక పోకడ, దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, విద్వేషాలను రూపుమాపేందుకు కాంగ్రెస్ నడుంబిగించింది. కులమతాలకతీతంగా దేశ ప్రజానీకం పాదయాత్రలో కదంతొక్కనున్నారు. పాదయాత్రగా కొనసాగే ఈ కార్యక్రమాన్ని స్వాతంత్ర్యభారతంలో అతి పెద్ద ప్రజాస్వామ్య ఉద్యమ స్థాయికి తీసుకెళ్లాలని పార్టీ భావిస్తోంది. తమిళనాడులోని కన్యాకుమారి నుంచి పాదయాత్రను మొదలు పెట్టనున్నారు. తర్వాత తిరువనంతపురం, కొచ్చి, నీలాంబర్, మైసూరు, బళ్లారి, రాయచూర్ మీదుగా యాత్రను కొనసాగిస్తారు. షెడ్యూల్‌లో భాగంగా తెలంగాణలోని వికారాబాద్‌లోనూ యాత్ర ఉంటుంది. మహారాష్ట్రలోని నాందేడ్, తర్వాత జల్గావ్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, రాజస్తాన్‌లోని కోటా పట్టణం.. తర్వాత దౌసా, అల్వార్‌లో పాదయాత్ర ముందుకు వెళ్లనుంది. ఉత్తరభారతం విషయానికొస్తే ఉత్తరప్రదేశ్‌లోని బులందర్ షహర్, తర్వాత దేశ రాజధాని ఢిల్లీ, అంబాలా(హరియాణా)లనూ పాదయాత్ర పలకరించనుంది. జమ్మూ పట్టణం, ఆ తర్వాత చివరిగా శ్రీనగర్‌లో పాదయాత్ర పూర్తికానుంది. భౌగోళికంగా నదీజలాలు, కొండలు, అటవీ ప్రాంతం.. పాదయాత్ర మార్గానికి ఆటంకం కలగకూడదని అవి లేని మార్గాల్లో పాదయాత్ర రూట్‌మ్యాప్‌కు కాంగ్రెస్ నాయకులు తుదిరూపునిచ్చారు. 100 మంది 'భారత యాత్రికులు'పాదయాత్రలో యాత్ర తొలి నుంచి తుదికంటా 100 మంది మాత్రం కచ్చితంగా పాలుపంచుకోనున్నారు. వీరిని 'భారత యాత్రికులు'గా పిలవనున్నారు. ఏ రాష్ట్రం గుండా అయితే భారత్ జోడో యాత్ర మార్గం లేదో ఆ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ మరో 100 మంది 'అతిథి యాత్ర'లు చేస్తారు. పాదయాత్ర ఉన్న రాష్ట్రాల నుంచి మరో 100 మంది 'ప్రదేశ్ యాత్రికులు' జతకూడుతారు. అంటే ప్రతిసారి 300 మంది పాదయాత్రికులు కచ్చితంగా ఉంటారు. రోజూ దాదాపు పాతిక కిలోమీటర్ల దూరం యాత్ర ముందుకెళ్తుంది.

## భారత్‌లో పర్యాటకానికి పుష్కలమైన అవకాశాలు.. టూరిజానికి ఈశాన్యం స్వర్గధామం: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కరోనా అనంతర పరిస్థితుల్లో భారతదేశంలో పర్యాటక, ఆతిథ్య రంగాలను మరింతగా సుస్థిరం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈశాన్య రాష్ట్రాల్లో స్విట్జర్లాండ్‌ను మైమరిపించే అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయని, వాటిని సందర్శించాలని ఆయన సూచించారు. ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకానికి ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అక్కడ రైల్వే, రోడ్డు అనుసంధాన కార్యక్రమాలను వేగవంతంగా పూర్తిచేస్తోందని, దాదాపు 90 సొరంగాల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 2024 నాటికి ఈ కార్యక్రమం పూర్తవుతుందని ఆయన ఆంకాంక్షించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న గురజాల శ్రీనివాస్ రావు....




గుంటూరు (ప్రజాపాలన ప్రతినిధి ):ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ను అందుకున్నారు చేబ్రోలు మండలం సేకూరు లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న గురజాల శ్రీనివాస్ రావు.గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపం లో జరిగిన కార్యక్రమం లో ఆయనను తాడికొండ ఎం ఎల్ ఏ ఉండవల్లి శ్రీదేవి అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖధికారి శైలజ తదితరులు అవార్డు లను అందజేశారు.

# పెట్రో మంటలు తగ్గేనా...?



నాలుగు శాతానికి ద్రవ్యోల్బణం రేటు తగ్గేందుకు రెండు సంవత్సరాలు పడుతుందని రిజర్వుబాంక్ గవర్నర్ శక్తికాంతదాస్ 2022 ఆగస్టు 23న చెప్పారు. వృద్ధి రేటును పెద్దగా కోల్పోకుండానే ఈ లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. అంటే ఇప్పుడు పెరిగిన ధరల రేటు తగ్గేందుకు మరో రెండు సంవత్సరాలు పడుతుందని చెప్పటమే. నిజానికిది జనాలతో ధరల చేదు మాత్రను మింగించేందుకు, ఆందోళన చెందుతున్న నరేంద్ర మోడీ సర్కార్‌కు ఊరట కలిగించేందుకు వెలిబుచ్చిన ఆశాభావం తప్ప పరిస్థితులు ఇప్పటి కంటే దిగజారితే ఏమిటన్నది ప్రశ్న. గవర్నరే చెప్పినట్లు ఇటీవలి గరిష్ఠం 7.8 శాతానికి చేరుతుందని కూడా ఎంతో ముందుగానే ఆర్‌బిఐ చెప్పి ఉంటే విశ్వసనీయత ఉండేది. మన్మోహన్ సింగ్ ఏలుబడిలో ఇంతకంటే తీవ్ర స్థాయికి చేరినపుడు కూడా అప్పటి గవర్నర్లు ఇలాంటి మాటలే చెప్పారు. 1951 నుంచి 2022 వరకు దేశంలో నగదు సరఫరా నెలవారీ సగటున రూ. 26,168.65 బిలియన్లు. 1952 అక్టోబరులో కనిష్ఠ రికార్డు రూ. 20.57 బిలియన్లు కాగా, 2022 జూలై గరిష్ఠ రికార్డు 2,09,109.47 బి. రూపాయలు. సరఫరా పెరిగితే దవ్యోల్బణం పెరుగుతుంది, తగ్గితే తగ్గుతుంది. ఆర్థిక రంగంలో ద్రవ్య సరఫరాకు అనుగుణంగా ఉత్పత్తి, సేవలు, వస్తు సరఫరా లేకపోతే ద్రవ్యోల్బణం పెరుగుతుంది అన్నది ఒక సూత్రీకరణ. ట్రేడింగ్ ఎకనమిక్స్ డాట్‌కామ్? సమాచారం ప్రకారం 2000 సంవత్సరంలో పదివేల బిలియన్లు కాగా, 2010 నాటికి 50 వేలకు, 2015కు లక్ష, 2020కి 160వేలకు, 2022 జూలైలో 2,09,109.47 బి. రూపాయలకు చేరింది. ఉద్యోగుల వేతనాలుపెరిగితే ధరలు పెరుగుతాయని చాలా మంది అనుకుంటారు. అసలు వేతన పెరుగుదల లేకున్నా ధరలు పెరుగుతాయని కొన్ని బుర్రలకు ఎక్కదు. 2020 21 మూడవ త్రైమాసిక ఆదాయంలో గృహ పొదుపు అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, ఐరోపా దేశాల్లో పది నుంచి ఇరవై శాతం ఉంది. అదే మన దేశంలో 2.8 శాతం, ఇండోనేషియాలో రెండు శాతం తిరోగమనంలో ఉంది. కొన్ని దేశాల్లో లాక్‌డౌన్ల వల్ల ఖర్చు చేసేందుకు వీలులేక బలవంతపు పొదుపు పెరిగిందని చెబుతున్నారు. పరిస్థితి చక్కబడిన తరువాత కొనుగోళ్లకు పూనుకోవటంతో అలాంటి చోట్ల అధిక ద్రవ్యోల్బణం తలెత్తిందని ఐఎంఎఫ్ చెప్పింది. ధనికులుగా ఉన్నవారి కొనుగోళ్లు పెరిగినప్పటికీ మొత్తం మీద ఇది మన దేశానికి వర్తించదు. మాక్రోట్రెండ్స్ సంస్థ సమాచారం ప్రకారం కరోనాకు ముందు మన వినియోగదారుల 2018, 19 రెండు సంవత్సరాల వార్షిక సగటు ఖర్చు 1,664.28 బిలియన్ డాలర్లు కాగా, 2020,21 వార్షిక సగటు 1,751.73 బి.డాలర్లు అంటే 5.25 శాతం మాత్రమే పెరిగింది. ఇది ద్రవ్యోల్బణ పెరుగుదల రేటు 5.85 శాతం కంటే తక్కువ, అంటే వాస్తవ ఖర్చు తగ్గింది. ఇదే అమెరికాను చూస్తే 2021 మే నుంచి 2022 మార్చి నెల మధ్య ద్రవ్యోల్బణం 8.5 శాతం ఉండగా, 2022 మార్చి నెలలో అక్కడి వినియోగదారుల ఖర్చు 18 శాతం పెరిగింది. అంతకు రెండు సంవత్సరాల ముందు పన్నెండు శాతమే ఉండేది. 2019తో పోలిస్తే అమెరికన్ల వద్ద ఉన్న పొదుపు మొత్తం 2.8 లక్షల కోట్ల డాలర్లు ఎక్కువ. వారంతా ఆ మూటలను విప్పి కొనుగోళ్లకు పూనుకోవటంతో వస్తువులకు డిమాండ్ పెరిగి ద్రవ్యోల్బణం పెరిగింది. మన దేశంలో ఏప్రిల్‌తో పోలిస్తే మే నెలలో పట్టణాల్లో 16 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 16.6 శాతం అమ్మకాలు పడిపోయాయినా ద్రవ్యోల్బణం ఎందుకు తగ్గటం లేదు? కరోనా కారణంగా తలెత్తిన పరిస్థితి నుంచి ఆర్థిక రంగాలను కాపాడుకొనేందుకు అనేక ధనిక దేశాలు పెద్ద ఎత్తున కరెన్సీ నోట్లను ముద్రించి జనానికి నగదు అందచేశాయి. అక్కడ ద్రవ్యోల్బణం పెరుగుదలకు అదొక కారణమైతే, జనాలు ఆ సొమ్ముతో కొనుగోళ్లకు పూనుకోవటంతో సరకుల కొరత ఏర్పడటం, దిగుమతుల ధరలు పెరగటం వంటి కారణాలు దానికి ఆజ్యం పోశాయి. ద్రవ్యోల్బణాన్ని లెక్కించేందుకు అన్ని దేశాలూ ఒకే ప్రాతిపదికను అనుసరించటం లేదు. పరిగణనలోకి తీసుకొనే అంశాల ప్రాముఖ్యత దేశదేశానికీ మారుతుంది. మన దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయకపోతే ఇబ్బందని ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలప్పటికే అర్ధమైంది. వాటిలో లబ్ధి పొందటంతో పాటు ధరల అదుపునకు ఇంధన ధరలను స్తంభింప చేశారు. ఎన్నికల తరువాత కూడా 2022 ఏప్రిల్ ఆరవ తేదీ నుంచి అదే స్తంభన కొనసాగుతోంది. అదొక్కటే చాలదు కనుక కేంద్రం పెద్ద మొత్తంలో విధించిన సెస్‌ను కొంత తగ్గించారు. దాన్ని రాజకీయ అస్త్రంగా మార్చి ఇతర పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వ్యాట్‌ను ఎందుకు తగ్గించవంటూ దాడి చేశారు. పెట్రోలు మీద లీటరుకు రూ. 8, డీజిలు మీద రూ. 6 తగ్గించి దీని వలన కేంద్ర ప్రభుత్వం ఏడాదికి లక్ష కోట్ల మేరకు ఆదాయాన్ని "త్యాగం" చేస్తున్నట్లు చెప్పారు. దాన్ని పెంచినపుడేమో మిలిటరీ కోసమని జనానికి దేశభక్తి కబుర్లు చెప్పారు, తగ్గించినపుడు కేంద్ర ప్రభుత్వానికి దేశభక్తి తగ్గిందని అనుకోవాలా? ఈ తగ్గింపు ప్రక్రియను మరో విధంగా చెప్పాలంటే చమురుపై భారీగా పన్నుల పెంపుదల ద్రవ్యోల్బణానికి దారితీస్తున్నదని అంగీకరించటమే. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ సంక్షోభం తలెత్తక ముందే పెరుగుదల బాటలో ఉన్న ద్రవ్యోల్బణం తరువాత ఈ కారణంగా మరికొంత పెరిగింది. డాలరు నిల్వలను పెంచుకొనేందుకు ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులతో పాటు మన స్టాక్ మార్కెట్లో వాటాల కొనుగోలుకు విదేశీ సంస్థలను ప్రభుత్వం అనుమతించింది. ఇదే విధంగా విదేశాల నుంచి తక్కువ వడ్డీలకు దొరుకుతున్న డాలరు రుణాలను కూడా ప్రోత్సహించింది. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవటంలో ఘోర వైఫల్యం, అమెరికాలో వడ్డీ రేటు పెరుగుదల కారణంగా మన స్టాక్ మార్కెట్ నుంచి డాలరు పెట్టుబడులు వెనక్కు మరలాయి. ఇది కూడా ద్రవోల్బణం పెరుగుదలకు దారి తీశాయి. చమురు, ఇతర దిగుమతి వస్తువుల ధరల పెరుగుదలకు రూపాయి పతనం కూడా తోడైంది. దేశంలో ద్రవ్యోల్బణ పెరుగుదలకు విదేశీ ధోరణులే కారణమని తప్పించుకొనేందుకు కొందరు ప్రభుత్వానికి వంతపాడుతున్నారు.

## ముప్పై ఏళ్ళ తరువాత టెలిఫోన్ ఎక్ఛేంజి సి టి ఎక్స్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం..




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):ముప్పై సంవత్సరాల క్రితం విజయవాడ టెలిఫోన్ ఎక్స్చేంజి సి టి ఎక్స్ లో పని చేసి వివిధ హోదాల్లో రిటైర్ అయిన ఉద్యోగుల అపూర్వ కలయిక అదివారము నాడు అదే ఎక్స్చేంజి లోనే చోటుచేసుకుంది. 150 మంది ఎక్స్చేంజి పూర్వ ఉద్యోగులు కలుసుకుని ఒకరికొకరు అప్పుడెలా ఉండేవారో ఇప్పుడు ఎలా వున్నారు తెలుసుకుని ఆనందంగా ఒకరికొకరు పలకరించుకున్నారు. కన్నుల పండుగ గా జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనమును ఎన్. సిహేచ్ కోటయ్య, ఎన్. శివయ్య, బి ఎల్.నారాయణ, ఎల్ డి . ప్రసాద్, వి . శ్రీనివాస రావు బి.శ్యామ్ ప్రసాద్, శ్యామల చాలా మంది మహిళా పూర్వ ఉద్యోగులు హాజరయ్యారు.

## తక్కువ బరువుతో జన్మించిన బిడ్డను కాపాడిన వైద్యులు




విజయవాడ,ప్రపాలన ప్రతినిధి : నెలలు నిండకముందే కేవలం 650 గ్రాముల బరువుతో జన్మించిన పసికందును అను వైద్య బృందం 90 రోజుల పాటు నిరంతరం శ్రమించి ప్రాణాన్ని నిలబెట్టిన సంఘటన నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గోదావరి జిల్లాలకు చెందిన పావని అనే మహిళ నాలుగుసార్లు గర్భస్రావం జరిగి అధిక రక్తపోటు, రక్తం త్వరితగతిన గడ్డకట్టడం వంటి అసాధారణ సమస్యలతో బాధపడుతూ అను వైద్యులను సంప్రదించగా అల్ట్రాసౌండ్ తదితర నిర్ధారణ పరీక్షల ద్వారా మాతృగర్భంలో బిడ్డ జీవించి ఉండటం అసాధ్యమని నిర్ధారించుకున్న వైద్యులు, 27వ వారంలో ఎమెర్జెన్సీ సిజేరియన్ చేసి తల్లీబిడ్డల ప్రాణాలను నిలబెట్టడంలో సఫలీకృలయ్యినట్లు డాక్టర్ రాజా అశోక్ తెలిపారు. దాదాపు 13 వారాల ముందుగా, 27వ వారంలోనే పుట్టిన బిడ్డను కంటికి రెప్పలా కాపాడి, ఆ పసిబిడ్డ ప్రాణాన్ని నిలబెట్టిన అను మై బేబీ ఎన్ ఐ సి యూ వైద్య బృందానికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ జి. రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేషేంట్ కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వారిపై ఆర్థిక భారం పడకుండా, పలు ఎన్జీవోలు, క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులను సేకరించామని, హాస్పిటల్ తరపున కూడా తగినంత మద్దతును అందించామని వివరించారు. మూడు నెలల పాటు నిర్విరామంగా కృషి చేసి పసిబిడ్డ ప్రాణాలను నిలబెట్టి, అను మై బేబీ విజయప్రస్థానంలో కీలక ఘట్టాన్ని ఆవిష్కరించిన నియోనెటాలజిస్టులు డాక్టర్ కోగంటి రాజా అశోక్, డాక్టర్ చలసాని అనూష, డాక్టర్ పేరూరి గురుప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ పావని మాణిక్య, కార్డియాలజిస్ట్ డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్, అనెస్థటిస్ట్ డాక్టర్ సతీష్, అను మై బేబీ నర్సింగ్ సిబ్బందికి డాక్టర్ రమేష్ అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి, ప్రముఖ పెడియాట్రిక్స్ సర్జన్ మరియు క్లినికల్ డైరెక్టర్ డా కేవీ రవి కుమార్ వైద్యులు పాల్గొన్నారు.

## మైత్రీబంధమే పరిష్కారమార్గం: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

(మొదటి పేజీ తరువాయి)

కోవిడ్ సమయంలోనూ, ఉక్రెయిన్‌లో రష్యా సైనిక ఆపరేషన్ సమయంలోనూ భారత్ తమకెంతో సహాయ, సహకారాలను అందించిందని ఆమె కొనియాడారు.

కుషియారా నదీ జలాలపై కీలక ఒప్పందం

ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా భారత్-బంగ్లాదేశ్ మధ్య ఏడు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సమావేశం అనంతరం షేక్ హసీనాతో కలిసి మీడియాతో మోడీ మాట్లాడారు. కుషియారా నదీ జలాల పంపిణీ విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్లు మోడీ చెప్పారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య బంధం మరింత బలోపేతం చేసుకోవడానికి కృషి చేస్తామన్నారు. భారత్-బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం వేగంగా పెరుగుతోందనీ, ఐటీ, అంతరిక్షం, అణు శక్తి రంగాల్లో మరింత సహకరించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. విద్యుత్తు పంపిణీ లైన్లపైనా చర్చించామన్నారు. వరదల, ఇతర విపత్తుల నిర్వహణలో సహకారం పెంపొందించుకోవాలని, రియల్‌టైమ్ డేటాను పంచుకోవాలని నిర్ణయించినట్లు మోడీ తెలిపారు. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో 54 నదులు ప్రవహిస్తున్నాయని, ఇరుదేశాల ప్రజలకు ఇవి జీవనాధారమని ఆయన పేర్కొన్నారు. కుషియారా నదీ జలాలకు సంబంధించి కీలక ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను విజయవంతంగా జరుపుకున్న భారత ప్రభుత్వానికి, మిత్రులకు అభినందనలు తెలియజేస్తున్నానని షేక్ హసీనా అన్నారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకులు షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రసంగానికి సంబంధించిన పుస్తకాన్ని ప్రధాని మోడీకి ఆమె బహూకరించారు. హసీనా తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని బాపూజీ సమాధి వద్దకు వెళ్లి నివాళి అర్పించారు. ఆమెకు రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం సమర్పించారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చే సుకోవాలి: డాక్టర్ ముల్లర్



వీరులపాడు సెప్టెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:నేషన ల్ క్రిస్టియన్ కౌన్సిల్ వీరులపాడు మండల సర్వసభ్య సమావేశం కొణతాలపల్లిలోని ఏసుక్రీస్తు ప్రార్ధనా మం దిరం నందు మండల అధ్యక్షులు బిఎస్ పాల్ అధ్యక్ష తన జరిగినదిఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వి చ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ మాట్లాడుతూ ప్రతి క్రైస్తవ సంఘం ప్రభుత్వం అంది స్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, రా ష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కొరకు ప్రార్ధన చేయాల్సిన బా ధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ కోఆర్డినేటర్ పాల్ శంకర రెడ్డి, ఎ న్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హిజ్కీయా రాజు, మం డల కోర్ కమిటీ సభ్యులు సంసొన్, పవన్ కుమార్, శామ్యూల్, జేసుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట మహిళ ఆందోళన



నందిగామ సెప్టెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి:2021 లో వీరులపాడు మండలం కొణతాలపల్లి గ్రామంలో పల్లపురెడ్డి వెంకటరెడ్డి వద్ద పొలం కొనుగోలు చేసామ ని, ఇప్పుడు ఆ పొలం లేదని చేబుతున్నారని, తమకి పొలం లేకుండా వీరులపాడు తాహసిల్దార్ పాస్ బుక్ ఎందుకు ఇచ్చారని ఆర్డీవో కార్యాలయం ముందు బై ఠాయించి ఆందోళన చెపట్టిన మహిళతమ పొలానికి పట్టా దారు పాస్ బుక్ ఇచ్చి పోలం చూపించడం లేద ని ఆందోళన చేశారు3 నెలల నుంచి విచారణ పేరిట తమను ఆఫీస్ చుట్టూ తిప్పుతున్నారని కరీమున్ఆరోపిస్తున్నారు. దీనిపై స్పందించిన ఆర్డిఓ రవీందర్రా వు వివరణ ఇస్తూ అధికారులు తప్పిదం వల్ల ఈ ఘ టన జరిగిందనిపట్టాదారు పాస్ బుక్ రద్దు చేయాలని పాస్ బుక్ ఇచ్చిన తహశీల్దారే సిఫార్సు చేశారు.ఆమె కు రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి తాను గతంలో పొలం అ మ్ముకున్నట్లు రెవెన్యూ అధికారులు లిఖితపూర్వ కం గా సమాధానం ఇచ్చారు.సంబంధిత అధికారుల పై విచారణ చేసి పై అధికారులకు నివేదిక అందిస్తామని ఆర్డీవో రవీంద్ర రావు తెలిపారు.

### చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని విమర్శించే స్థా యి పోతుల సునీతకు లేదు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ సెప్టెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:పోతుల సునీత చేసిన వ్యాఖలను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే తాను చేసిన వ్యాఖలనుఉపసంహరించుకోవాలంటూమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పత్రిక ముఖంగా మాట్లాడారు.పోతుల సునీత మీరు గతం మర్చిపోయి మతిభ్రమించి నీ స్థాయి మర్చిపోయి మాట్లాడటం రాష్ట్ర ప్రజానీకం అంతా గమనిస్తూనే ఉన్నారన్నారునీకు రాజకీయ బిక్ష పెట్టిన నారా చంద్ర బాబు నాయుడుని వారి కుటుంబాన్ని విమర్శ చేసే ముందు నీకు నువ్వు ఆత్మపరిశీలన చేసుకొని స్ప్రు హాలో ఉండి మాట్లాడితే మీకు మంచిదని హెచ్చరిం చారు.మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చే సిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారుఒక మహిళ అ య్యుండి సాటి మహిళల మీద నిన్న నువ్వు చేసిన వ్యాఖ్యలు ఏంటి? నీ కుటుంబ సభ్యులను కూడా ఇ లానే మాట్లాడితే ఎలా ఉ ంటుందో నీ ఊహకే వది లే స్తున్నాంమన్నారుపత్రికాముఖంగా పోతుల సునీత నారా చంద్రబాబునాయుడు మీద వారి కుటుంబ సభ్యుల మీద చేసిన అనుచిత వ్యాఖలను వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు.

## వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్



నందిగామ సెప్టెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలో కేతవీరుని గ్రామంలో డాక్టర్ వైయస్సార్ పొ లంబడి కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకు లు ఎస్కే మస్తాన్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగాప్రత్తి పంటను పరిశీలించిన తరువాత వాతా వరణ పరిస్థితిని బట్టి మస్తాన్ రైతులతో ఈ విధంగా తెలియపరిచినారు వర్షపాతం తక్కువగా ఉండి ఉష్ణో గ్రత ఎక్కువగా ఉన్నప్పుడు తెల్ల దోమ తీవ్రత ఎక్కు వగా ఉంటుందిఇప్పటికీ ప్రత్తి పంట వేసి సుమారు 60 నుండి 65 రోజులు అవుతుంది ఈ సమయంలో పం ట పూత, ఎక్కువగా వుండి కాయ ఏర్పడే తొలిదశఈ దశలో తెల్ల దోమ ఎక్కువగా ఆశిస్తుంది దీనివల్ల పూ త రాలటం కాయ పక్వానికి రాకుండా పగిలిపోవటం వంటి లక్షణాలతో దిగుబడి తగ్గిపోతుందిఅలాగే తెల్ల రెక్కల పురుగులు ఒక ఆకుకి 6 చొప్పున, పిల్ల పు రు గులు ఒక ఆకుకి 20 చొప్పున ఉ న్నట్లయితే వీటి నివా రణకు పసుపు పచ్చని జిగురు అట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపినారు అ లాగే అధిక మోతాదులో నత్రజని ఎరువులను వాడ కూడదని తెలిపినారు ఈ కార్యక్రమానికి గ్రామంలోని పత్తి పంట వేసిన పొలంబడి సంబంధించిన రైతులు హాజరైనారు.

## నవరత్నాలతో ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిది : ప్రజా సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చి.. వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. మంగళవారం 62 వ డివిజన్ 269 వ వార్డు సచివాలయ పరిధిలో స్థానిక కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఏ.వి.ఎస్.రెడ్డి రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించి సుందరయ్య నగర్ వరకు విస్తృతంగా పర్యటించారు. 401 గడపలను సందర్శించి గ్రీవెన్స్ స్వీకరించారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృష్టికి వచ్చే సమస్యల పట్ల అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్క సమస్యను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని.. అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొత్తగా రేషన్ కార్డు మంజూరైన పలువురికి ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలతో సమావేశమై.. వైఎస్సార్ చేయూత పథకం పై విస్తృత అవగాహన కల్పించారు. నియోజకవర్గంలో ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 6,232 మందికి రూ. 23 కోట్ల లబ్ధి చేకూరినట్లు తెలిపారు. ఈనెల 22న అమలు కానున్న పథకం మూడో విడత అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, జోనల్ కమిషనర్(ఇంఛార్జి) అంబేద్కర్, డీఈ రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, వైసీపీ నాయకులు అలంపూర్ విజయ్, ఇసరపు రాజా రమేష్, రామిరెడ్డి, వీరంకి నాగేశ్వరరావు, బోరా బుజ్జీ, మస్తాన్, వెంకట్, శ్రీను, హైమావతి, గ్రేసీ, సావిత్రి, రెడ్డెమ్మ, సుభానీ, గంగాధర్, భోగాది మురళి, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగిన రేషన్ వాహనం పై స్పందించిన అమలాపురం తాసిల్దార్ పరమట పల్లవి



అమలాపురం( ప్రజా పాలన) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి కదలని ఇంటింటా రెషన్ బియ్యం వాహనం కథనం పై అమలాపురం తసీల్దార్ పరమట పల్లవి స్పందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఇంటింటా రేషన్ అంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి బియ్య చేరాలని రేషన్ వాహనాన్ని రాష్టం అంత ఏర్పాటు చేశారు.కానీఅమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి లో మాత్రం సెప్టెంబర్6 తారికువచ్చిన సరే రేషన్ వాహనం రాకుండా డీలర్ షాప్ వద్దనే ఈ నెల బియ్యం తీసుకోవలని కొద్దిమందికి మాత్రమే సమాచారం అందింది. ఎక్కుడా రేషన్ బియ్యం తీసుకోవాలో తెలియని పరిస్థితి లో వన్నెచింతలపుడి గ్రామ ప్రజలు ఉండటంతో కొంతమందివన్నె చింతలపూడి గ్రామ ప్రజలు స్నేహ,మాస్టర్ కీ,ప్రజా ప్రజా పాలన ప్రతినిధి పరమట భీమమహేష్ ని సంప్రదించి తమ సమస్యలు ను వివరించగా,ఇంటిటాకి చేరని రేషన్ బియ్యం అంటూ మంగళవారంతసీల్దార్ పరమట పల్లవి,గ్రామ రెవెన్యూ అధికారి రాజేష్ దృష్టికి తీసుకువెళ్లడంతో సమాచారం అందించిన గంటల్లోనే వెంటనే అమలాపురం తసీల్దార్ స్పందించి తక్షణమే ఇంటిటి రేషన్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని వన్నె చింతలపూడి గ్రామ రెవెన్యూ అధికారి రాజేష్ కి,ఆదేశాలు జరిచేశారు.హుటాహుటిన గ్రామ రెవెన్యూ అధికారి రాజేష్ రేషన్ వాహనాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి ఇంటికి ప్రతి నెలనెలలానే రెషన్ వాహనం వచ్చిబియ్యం పంపిణీ చేసేలా చర్యలు చేపట్టామని రెవెన్యూ అధికారి రాజేష్ తెలిపారు.ప్రజలు సమస్యలు ను స్నేహ న్యూస్ ద్వారా అధికారులు కు తెలియజేసిన స్నేహ టీవీ కి,మరియు సమాచారం అందిన వెంటనే స్పందించి బియ్యం వాహనాన్ని ఏర్పాటు చేసిన తసీల్దార్ పరమట పల్లవి ,గ్రామ రెవెన్యూ అధికారి రాజేష్ కి వన్నెచింతలపుడి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ బియ్యం పంపిణీ కార్యక్రమంలో అమలాపురం డి.టి. సుబ్రహ్మణ్యం,గ్రామ రెవెన్యూ అధికారి రాజేష్,గ్రామ రెవెన్యూ సహాయ అధికారి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే గ్రంధి ఆగ్రహం



భీమవరం, సెప్టెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణం జిల్లాకేంద్రం అయిన నేపథ్యంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాల్సిందేనని నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. మున్సిపల్ అధికారులు పనితీరు మార్చుకోవాల్సి ఉందని మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆధ్వర్యంలో పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అధికారులు గతంలో మాదిరిగా నిర్లక్ష్యంగా పనిచేస్తే ప్రజలకు అభివృద్ధి పరంగా మంచి ఫలితాలను ఇవ్వలేమని ఆపరిస్థితుల్లో అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. పట్టణంలో వర్క్ ఆర్డర్ ఇచ్చిన తర్వాత కూడా కొన్ని పనులు ప్రారంభం కాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి పనికి కారణాలు వెతకడం సరికాదని, ప్రజల అభీష్టం మేరకు పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో అధికారులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈ పి త్రినాధరావు, డిఈలు రాజారావు, తోట నారాయణరావులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై విజిలెన్స్ కొరడా ఝుళిపించిన తహశీల్దార్ కిరణ్ కుమార్!



వినుకొండ సెప్టెంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి):లివినుకొండ మండలం గోనుగుంట్ల వారి పాలెం లో రైస్ మిల్లు విజిలెన్స్ అధికారులు దాడులు చేసారు.సుమారు 1090 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.రేషన్ బియ్యం ప్రకాశం జిల్లా కురిచేడు, త్రిపురాంతకం,కుంట నుండి తరలిస్తున్నట్లు గుర్తించామని అధికారులు అన్నారు.మూడు బొలెరో వాహనాలు సీజ్, రైస్ మిల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసారు.సీజ్ చేసిన బియ్యాన్ని సివిల్ సప్లై గౌడౌన్ కు తరలిస్తున్నట్లు సమాచారం,దాడుల్లో పొల్గొన్న విజిలెన్స్ డిఎస్పి సి హెచ్ శ్రీనివాసరావు, సీఐ లక్ష్మారెడ్డి, విజిలెన్స్ ఎమ్మార్వో నాగమల్లేశ్వరరావు,వినుకొండ తహసీల్దార్ కిరణ్ కుమార్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ విద్యా సాగర్.

## వినుకొండ నియోజకవర్గ బి.జె.పి పార్టీ ఇన్చార్జిగా యార్లగడ్డ లెనిన్ కుమార్




వినుకొండ సెప్టెంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ నియోజకవర్గ బి.జె.పి పార్టీ ఇన్చార్జిగా యార్లగడ్డ లెనిన్ కుమార్ ను నియమిస్తున్నట్లు ఈరోజు చిలకలూరిపేట లో జరిగిన జిల్లా బి.జె.పి పార్టీ సమావేశంలో వినుకొండకు చెందిన యార్లగడ్డ లెనిన్ కుమారుని నియోజకవర్గ బి.జె.పి పార్టీ ఇన్చార్జిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి డాక్టర్ దాసం ఉమామహేశ్వర రాజు జిల్లా అధ్యక్షులు కర్ణ అమర్ సైదారావు తదితరులు విచ్చేయడం జరిగింది. ఇన్చార్జిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కు లెనిన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపినారు. అలానే నియోజకవర్గ బిజెపి నాయకులు లెనిన్ కుమార్ కు శుభాభినందనలు తెలిపారు.

## క్రీస్తు రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం పంపిణీ కార్యక్రమం



వినుకొండ సెప్టెంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి):అన్నం పరబ్రహ్మ ఆకలైన వారికి పట్టడం అన్నం పెడితే వారి ఆకలి తీర్చిన వాళ్ళం అవుతాం అని నిరుపేదలైన వారి కడుపు నింపటానికి ఆస్తులు అంతస్తులు భవనాలు అక్కరకు రావని కడుపునిండా భోజనం పెట్టేవారే దేవుళ్లతో సమానమని నిరుపేదల ఆకలి తీర్చేయాలని ధ్యేయంతో ముందుకు వచ్చిన దాతలలో క్రీస్తు రక్షణ ఫౌండేషన్ అధినేత జంగా కృష్ణ వీధుల్లో లో ఉన్న అనేకమంది కి ఆహార అందించి పురుషులు స్త్రీలు చిన్నపిల్లలు పెద్దలు వీళ్ళందరికీ భోజన ప్యాకెట్లు పులిహోర మజ్జిగ పెరుగు ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినటువంటి జంగా కృష్ణకి అభినందనలు తెలియజేసిన బస్టాండ్ లో ఉన్న అనాధలైన వారికి రైల్వే స్టేషన్ లో ఉన్న అనాధలైన వారికి వీధులలో ఉన్న అనాధలైన వారికి ఏ ఆధారం లేని వారందరికీ భూషణ కార్యక్రమాలు నిర్వహించి ఎవరు ఆకలితో ఉండకుండా ఉండాలని వారు కడుపునిండా భోజనం చేయాలని ఆశించిన గొప్ప వ్యక్తికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము



# ప్రజాపాలన


సంపాదకీయం

బుధవారం 07, సెప్టెంబరు 2022


## విద్యాదాతలపై విచక్షణారహిత అణచివేత!

ఆంధ్రప్రదేశ్‌లో గత వారంరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఎమర్జెన్సీ చీకటిరోజులును మరిపించే విధంగా ఉన్నాయి. రాజకీయ ప్రత్యర్థులను అణచివేయటానికి అనేక పద్ధతులను నాటి పాలకులు అనుసరించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్యకర్తలను వందలాదిగా అరెస్టు చేసి జైళ్లలో కుక్కారు. కారణం లేకుండా అరెస్టు చేయటం, కోర్టులో ప్రవేశపెట్టకపోవటం ఎన్‌కౌంటర్‌ల పేరుతో హతమార్చటం అప్పుడే ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఇదే రీతిలో మన రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలపైన తీవ్ర అణచివేతను ప్రయోగిస్తున్నారు. సి.పి.యస్ ఉద్యోగులు అడుగుతున్నదల్లా– అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేస్తామంటూ ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోమని, పాతపెన్షన్ వ్యవస్థను పునరుద్ధరించమని మాత్రమే. వివిధ ఉపాధ్యాయ సంఘాలు వారికి మద్దతు నిస్తున్నాయి. గత ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేయలేనని చెప్పింది. ఏదో ఒక పరిష్కారం కొరకు కమిటీని నియమించింది. ఉపాధ్యాయ సంఘాలు ఇచ్ఛాపురం నుంచి తడ వరకు ప్రతి ఊళ్ళో సభలు నిర్వహించాయి. ఈ ప్రభుత్వం వస్తే తమ జీవన్మరణ సమస్య అయిన పెన్షన్ సమస్య పరిష్కారమవుతుందని దాదాపు రెండులక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆశగా ఎదురుచూశారు. మూడున్నరేళ్లు గడిచినా ప్రభుత్వం పాతపెన్షన్ వ్యవస్థను పునరుద్ధరించకపోగా, కమిటీలపై కమిటీలు వేస్తూ కాలయాపన చేసింది. గ్యారంటీడ్ పెన్షన్ స్కీం అను ఒక కొత్త పథకాన్ని ప్రతిపాదించింది. రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు సి.పి.యస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడంతో ఈ ప్రభుత్వం మాట తప్పిందనీ, తాము నయవంచనకు గురయ్యామని భావించిన ఉపాధ్యాయ, ఉద్యోగవర్గాలలో ఆగ్రహం పెల్లుబికింది. వారిది ధర్మాగ్రహం. సమస్య పరిష్కారం కాలేదన్న వేదన ఒకవైపు, మోసపోయామన్న ఆక్రోశం మరోవైపు వారిని తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. రెండుసంఘాలుగా ఉన్న సి.పి.యస్ ఉద్యోగులలో పెద్ద సంఘంగా ఉన్న సి.పి.యస్.ఇ.ఎ గత సంవత్సరంలో లాగనే సెప్టెంబరు 1న మిలియన్ మార్చ్‌కు పిలుపునిచ్చింది. రెండవ సంఘం ముఖ్యమంత్రి ఇల్లుముట్టడికి పిలుపునిచ్చింది. ఈ 'ముట్టడి'ని అరికట్టే పేరుతో ప్రభుత్వం దమనకాండకు పూనుకొంది. వేలాదిమంది ఉపాధ్యాయులకు సెక్షన్ 41 కింద నోటీసులను ఇచ్చింది. సెప్టెంబర్1న విజయవాడ వెళ్ళరాదని ఆదేశాలు జారీ చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నోటీసులు జారీచేశారు. ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. ముట్టడికి పిలుపునిచ్చిన సంఘనాయకులు, సభ్యులే కాక, మిగిలిన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులను, కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఎంపిక చేసుకొని మరీ నోటీసులు అందచేశారు. సి.పి.యస్ ఉద్యోగులలో ఉపాధ్యాయులు సుమారు లక్షమంది ఉంటే, ఉద్యోగులు 80వేల వరకు ఉంటారు. కాని నోటీసులను 99శాతం ఉపాధ్యాయులకే ఇచ్చారు. అంటే ప్రత్యేకంగా ఉపాధ్యాయులను అణచివేయటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అర్థమవుతోంది. నోటీసులు ఇవ్వడంతో ఆగలేదు. ఉపాధ్యాయులను స్టేషన్‌కు పిలిపించుకొని బాండ్‌పేపర్లపై సంతకాలు చేయించుకున్నారు. బైండోవర్ కేసులు బనాయించారు. తప్పుడు కేసులు ఫైల్ చేసి తీవ్రవాదులపై పెట్టినట్లుగా కేసులను పెట్టారు. పోలీసులు చేసిన ఫిర్యాదులు చాలాచోట్ల ఒకే పదజాలంతో ఉన్నాయి. హింసకు పాల్పడే అవకాశం ఉందనే అనుమానంతో నిర్భంధంలోనికి తీసుకున్నట్లుగా రాశారు. ఆందోళనకు దిగినా, ఉద్యమాలు నిర్వహించినా శాంతియుతంగానే చేసే ఉపాధ్యాయులపైన నాన్‌బెయిల్ సెక్షన్‌పై కూడా కేసులు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఇలాంటి పరిణామాలు ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదు. 1971, 1986, 2008లలో సుదీర్ఘకాలం సమ్మెలు చేసిన చరిత్ర రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు ఉంది. 1988లో హైదరాబాదులో లక్షన్నరమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో మహాప్రదర్శన నిర్వహించినా, 2022లో విజయవాడలో లక్షమందికిపైగా ప్రదర్శన చేసినా ఎక్కడ హింసాయుత సంఘటనలు చోటు చేసుకోలేదు. 1971 సమ్మె సందర్భంగా ప్రశాంతంగా జరుగుతున్న ప్రదర్శనపై పోలీసులు కాల్పులు జరిపి ఇద్దరు యన్.జి.ఓ నాయకులను బలిగొన్నారు. పై సమ్మెలూ ప్రదర్శనల సందర్భంగా ఎప్పుడూ, ఎటువంటి హింసాకాండ జరుగలేదు. హింసకు పాల్పడే అవకాశం ఉందని కట్టుకథలు అల్లి పోలీసులే ఫిర్యాదు చేసి, సి.ఆర్.పి.సి 143, 427, 452 ఆర్/డబ్ల్యు 511 ఐ.పి.సి, సి.ఆర్.పి.సి 342, ఐ.పి.సి.120 సెక్షన్‌ల కింద కేసులు మోపుతున్నారు. ఉద్యమానికి పిలుపునిచ్చిన సంఘాలు ఉపసంహరించుకున్న తరువాత, సెప్టెంబరు 1న కూడా, కేసులు పెట్టారు. మహిళా ఉపాధ్యాయులను కూడా స్టేషన్‌కు పిలిపిస్తున్నారు. మండల, జిల్లా స్థాయి నాయకులను స్టేషన్‌లోనే ఉంచారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు స్టేషన్‌కు రావాలని ఆదేశిస్తూ భయభ్రాంతులను చేస్తున్నారు. ఉద్యోగులకు కనీస పౌర ప్రజాస్వామిక హక్కులను లేకుండా చేస్తున్నారు. సి.పి.యస్ ఉద్యమంపై ఉక్కుపాదం మోపి అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం, ఉపాధ్యాయులపై ప్రత్యేకదృష్టి పెట్టి పలు విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు 'ఎడ్యుఫెస్ట్' అనే ప్రోగ్రాముని ప్రకటించి ఉపాధ్యాయులకు ఎటువంటి సెలవు మంజూరు చేయరాదని ఆదేశాలు జారీచేశారు. సి.పి.యస్ ఉద్యమాలలో పాల్గొంటారనే ఉద్దేశ్యంతోనే ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చారు. ఉపాధ్యాయులకు ఉన్న సెలవు పెట్టుకునే హక్కును కూడా నిరాకరిస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించరాదని విద్యాశాఖామాత్యులు బొత్స సత్యనారాయణ ప్రకటించారు. ప్రభుత్వ విధానాలు ప్రజావ్యతిరేకమైనప్పుడు, ప్రభుత్వ విద్యారంగాన్ని నష్టపరచి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే విధంగా ఉన్నపుడు, తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్నపుడు ఉపాధ్యాయ సంఘాలు తప్పనిసరిగా ప్రశ్నిస్తాయి. పాఠశాలల విలీన ప్రక్రియ, తెలుగు మాధ్యమం తొలగింపు, ప్రైవేటు పాఠశాలలో చేరితే బోధనా రుసుం చెల్లింపు, అమ్మఒడి వంటి కార్యక్రమాల కారణంగా ఈ విద్యాసంవత్సరంలోనే దాదాపు 7లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారు. మరి కొంతమంది ప్రభుత్వ పాఠశాలలను వీడే పరిస్థితి కనబడుతోంది. గత సంవత్సరం 8వేల ఏకోపాధ్యాయ పాఠశాలలుంటే వాటి సంఖ్య ఈ సంవత్సరం దాదాపు 15వేలకు చేరింది. దానితో తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్చటానికే ఇష్టపడటం లేదు. వాటన్నిటికీ కూడా ఉపాధ్యాయులే కారణం అనే ప్రచారం జరుగుతోంది. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించడం దగ్గర నుంచి వివిధ విద్యా సంబంధ కార్యక్రమాల, విధానాల రూపకల్పన దాకా ఎందులోనూ ఉపాధ్యాయులకు భాగస్వామ్యం ఇవ్వటం లేదు. నాడు–నేడు, మధ్యాహ్న భోజన పథకం, టాయిలెట్ల నిర్వహణ, హాజరు అప్‌లోడ్, వివిధ యాప్‌ల ద్వారా సమయానికి సమాచారం అందించడం, ఫోటోల అప్‌లోడ్ వంటి బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగిస్తూ, వారిని బోధన నుంచి దూరం చేసేట్లుగా ప్రభుత్వ విధానాలను రూపొందిస్తున్నారు.


# అప్పులు దొరకవు, ఆదాయం పెరుగదు!




ప్రభుత్వ అప్పులు సామాజిక, రాజకీయ రంగాలను పూర్తిగా విధ్వంసం చేస్తాయని శ్రీలంక అనుభవం చెప్పుతున్నది. ఈ వాస్తవాలు మన కళ్ల ముందు కనబడుతున్నా, నానాటికి పెరుగుతున్న మన తెలంగాణ రాష్ట్రం అప్పుల గురించి జరుగ వలసినంత చర్చ జరగడం లేదు. రాష్ట్ర రుణభారం ఎంత, అప్పులు దేని కోసం తెచ్చుకుంటున్నాం, అందువలన తలెత్తుతున్న సమస్యలు ఏమిటి అన్న విషయాలపైన మనం దృష్టి పెట్టడం లేదు. రాష్ట్ర అప్పులకు సంబంధించిన సమాచారాన్ని వెలుగులోకి తేవడమే ఈ వ్యాసం లక్ష్యం. జూలై 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా 2022 మార్చి 31నాటికి తెలంగాణ అప్పు మొత్తం 3.12 లక్షల కోట్ల రూపాయలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అప్పుకు సంబంధించిన వివరాలు రాష్ట్ర బడ్జెట్ పుస్తకాలలోనే కాకుండా కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కూడా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయినప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పును ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పంచారు. తెలంగాణ రాష్ట్ర వాటాకు 69,603 కోట్ల రూపాయల అప్పు వచ్చింది. అటు తరువాత రాష్ట్ర అప్పు, స్థూల రాష్ట్ర ఉత్పత్తిలో అప్పుల వాటా ఎలా పెరిగిపోయిందో చూడండి. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరం దాకా, ప్రతి ఆర్థిక సంవత్సరం చివరి రోజున అంటే ప్రతి మార్చి 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పు (కోట్ల రూపాయలలో) ఇలా ఉంది (బ్రాకెట్లో ఉన్న అంకె రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పు శాతాన్ని సూచిస్తుంది): 2015-79,880 (15.79) 2016-91,999 (16.95) 2017-1,34,738 (20.44) 2018- 1,65,849 (22.11) 2019- 1,96,963 (22.90) 2020-2,32,181 (23.77) 2021-2,78,018 (28.11) 2022-3,12,191 (27.03). మన వాటాకు 69,603 కోట్ల అప్పు వస్తే, అది మార్చి, 2022 నాటికి రూ.3,12,191 కోట్లకు పెరిగింది! అంటే గత ఎనిమిది సంవత్సరాలో తెలంగాణ రాష్ట్ర అప్పు సుమారు నాలుగున్నర రెట్లు పెరిగింది. ఈ మధ్య కాలంలో అప్పు పరిమాణం విషయంలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర చర్చ జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ రంగ సంస్థల పేరుతో, ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సంస్థల పేరుతోనూ తెచ్చిన అప్పును ప్రభుత్వ అప్పుగా లెక్క కట్టాలని కేంద్ర ప్రభుత్వం అంటున్నది. ఇదే విషయాన్ని రెండేళ్ల క్రితమే కాగ్ నివేదిక తేల్చి చెప్పింది. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్–2003) ప్రకారం కూడా ప్రభుత్వ జమానతుతో పబ్లిక్ రంగ సంస్థలు, ప్రత్యేక సంస్థలు తెచ్చే అప్పులను ప్రభుత్వ ఋణ ఖాతాలో చూపాలి. పైగా ప్రభుత్వ పూచీకత్తుతో అప్పు తెచ్చుకున్న ఆయా సంస్థలకు స్వంత ఆదాయం లేదు. వాటికి అప్పు చెల్లించే శక్తి లేదు. ఉదాహరణకు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌కు కానీ, గొర్రెల, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్‌కు గానీ స్వంత ఆదాయం లేదు. ఈ సంస్థలు అప్పు కట్టగలిగే స్థితిలో లేవు. ప్రభుత్వమే వాటి అప్పును భరించక తప్పదు. బడ్జెట్ వెలుపల కార్పొరేషన్ల పేరుతో తెచ్చిన అప్పులు, కాగ్ నివేదిక ప్రకారం, మార్చి 2021 నాటికి రూ.97,940 కోట్లు వున్నాయి. ఈ మొత్తాన్ని కూడా రాష్ట్ర అప్పుల ఖాతాలో జమ చేయవలసిందేనని కాగ్ చెప్పుతున్న మాటను అంగీకరించకతప్పదు. సంస్థల పేరుతో ప్రభుత్వం తెచ్చిన అప్పును కూడా కలిపితే పైన ప్రస్తావించిన రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పుల కంటే ఇంకా ఎక్కువే ఉంటుంది. బడ్జెట్ వెలుపల తెచ్చిన అప్పులలో కాళేశ్వరం, మిషన్ భగీరథ పేరుతో తెచ్చిన అప్పులే మూడు పాళ్ళు ఉంటాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ప్రభుత్వ జమానతుతో తెచ్చిన అప్పు 36,056 కోట్ల రూపాయలు. మిషన్ భగీరథకు ప్రభుత్వం జమానతు పడి ఇప్పించిన అప్పు 25,006 కోట్ల రూపాయలు. రాష్ట్రం ఇష్టం వచ్చినంత అప్పు తీసుకోవడానికి వీలు లేదు. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ఋణ పరిమితిని తెలియచేస్తున్నది. అదే విధంగా ఫైనాన్స్ కమిషన్ కూడా అప్పులపైన పరిమితి విధించింది. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అప్పు స్థూల రాష్ట్ర ఉత్పత్తిలో 25శాతం దాటకూడదని నిర్ణయించుకున్నది. ఫైనాన్స్ కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర అప్పు 29.50 శాతం దాటకూడదు. బడ్జెట్ వెలుపల కార్పొరేషన్లు, స్వతంత్ర ప్రతిపత్తి కల సంస్థల పేరుతోనూ తీసుకున్న అప్పును లెక్క కడితే కాగ్ నివేదిక ప్రకారం 2019-20 ఆర్థిక సంవత్సరాంతానికి రాష్ట్ర అప్పు స్థూల ఉత్పత్తిలో 31.29 శాతం అవుతున్నది. 2020-21 సంవత్సరానికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పు నిష్పత్తి 38.10 శాతానికి చేరుకున్నది. ఏ లెక్కన చూసినా రాష్ట్ర ప్రభుత్వం మితిమీరిన అప్పులు చేసింది. ఇక కొత్తగా అప్పులు చేసే అవకాశం అసలే లేదు. ఇంతకూ దేని కోసం అప్పులు? ద్రవ్య లోటును పూరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగానే అప్పుల మీద ఆధారపడుతున్నది. కొంత రెవెన్యూ మిగులు 2018-19 ఆర్థిక సంవత్సరం దాకా ఉన్నా అది ద్రవ్యలోటును భర్తీ చేయగల స్థాయిలో లేదు. ప్రభుత్వం చూపిన రెవెన్యూ మిగులు వాస్తవికంగా లేదని కాగ్ తప్పు పట్టింది. కాసేపు కాగ్ నివేదికను పక్కన పెట్టి ప్రభుత్వ లెక్కలను అంగీకరించినా, రెవెన్యూ మిగులు పెట్టుబడి వ్యయానికి అవసరమైనంత లేదు. అందుకని అప్పు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే 2019-20 నుంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మారిపోయింది. ఒక వైపు కొవిడ్, మరొక వైపు ఆర్థిక మాంద్యం కారణంగా ప్రభుత్వ ఆదాయం తగ్గుతున్నది. అందువలన 2019-20 సంవత్సరం నుంచి రెవెన్యూ ఖర్చులకు కూడా అప్పు చేయవలసి వస్తున్నది. పైన పేర్కొన్న సంవత్సరంలో చేసిన అప్పునుంచి సుమారు 9721 కోట్ల రూపాయలు రెవెన్యూ ఖర్చుల కోసం ఉపయోగించారు. అటు తరువాత 2020-21 సంవత్సరంలో తెచ్చిన అప్పులో 16,725 కోట్ల రూపాయలను రెవెన్యూ ఖర్చులకు ఉపయోగించారు. నిత్య అవసరాల కోసం ప్రభుత్వం అప్పు చేయడం ప్రమాదకర పరిణామం. మరొక విషయం ఏమిటంటే ప్రభుత్వం తెచ్చిన అప్పులో 70 శాతం పైన పాత అప్పుల చెల్లింపులకే ఖర్చవుతున్నది. అంటే రూపాయి అప్పు తెస్తే సుమారు 70 పైసలు పాత అప్పుల చెల్లింపులకు ఖర్చు చేసి మిగిలిన 30 పైసలను బడ్జెట్ లోటు పూడ్చడానికి వాడుకుంటున్నాం. పాత అప్పుల చెల్లింపులకు పోను మిగులుతున్న అప్పు చాలా తక్కువ. దానిలో అత్యధిక భాగం రెవెన్యూ ఖర్చులకు పోతే ఇక పెట్టుబడి వ్యయానికి మిగిలేది నామ మాత్రమే. ఈ పరిస్థితి ఇప్పట్లో మారేటట్టు లేదు. రెవెన్యూ ఎదుగుదల రేటు కన్నా ఖర్చులు ఎక్కువగా పెరుగుతున్నాయి. తెచ్చిన అప్పులు పాలనా నిర్వహణకు కూడా చాలడం లేదు. ఇక ఇప్పుడు కొత్తగా అప్పులు దొరకక పోతే రోజువారీ ఖర్చులకు కూడా వచ్చే రెవెన్యూ చాలదు. ఈ పరిస్థితి రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులను తీసుకొచ్చింది. జూన్, జూలై నెలల రాబడి, ఖర్చులను చూస్తే విషయాలు అర్థమవుతాయి. కాగ్ వెబ్ సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం జూన్ నెలలో తెచ్చిన 5,161 కోట్ల రూపాయల అప్పు కలిపితే మొత్తం ఆదాయం 18,150కోట్ల రూపాయలు. సుమారు 4,904 కోట్ల రూపాయల అప్పు తెచ్చిన తరువాత జూలై నెల రెవెన్యూ 16,056 కోట్ల రూపాయలు. అప్పు తెచ్చిన తరువాత కూడా ప్రభుత్వం జూన్, జూలై నెలల్లో ఖర్చు పూరించ లేక పోయింది. జూన్ నెల మొత్తం ఖర్చు 23,208 కోట్ల రూపాయలు కాగా జూలై నెల ఖర్చు 16,160 కోట్ల రూపాయలు. ఈ నేపథ్యంలో అప్పులు దొరకక పోతే ఖర్చులకు ఎంత ఇబ్బంది అవుతుందో ఊహించుకోవచ్చు. ప్రత్యామ్నాయమేమిటి? ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ప్రభుత్వం కొత్త ఆదాయ మార్గాలను వెతుక్కుంటున్నది. భూముల అమ్మకం అందులో ఒక మార్గం. ఇది కాక ఛార్జీలు, ఫీజులు, జరిమానాలను పెంచింది. ఇవే కాక కేంద్రం నుండి అదనంగా ఆదాయాన్ని సాధించవచ్చు. మరి ఈ ఆదాయాన్ని సాధించడానికి రాష్ట్రం చేసింది శూన్యం. ఆది నుంచి ప్రభుత్వం జాగ్రత్త పడి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులలో అవినీతి జరుగకపోయి ఉంటే డబ్బు ఆదా అయ్యేది. నిధులను దుర్వినియోగం చేయకుండా విద్య, వైద్యం, ఉపాధి కల్పన వంటి ప్రాధాన్య రంగాలలో ఖర్చు చేసి ఉంటే చాలా పురోగతికి అవకాశం ఉండేది. విచ్చలవిడి ఖర్చుల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించింది. ఇక ఇప్పుడు అప్పులు దొరకవు. ఆదాయం పెరుగదు. జన జీవితంలో ఒక సంక్షోభం తలెత్తింది. ఈ సందర్భంలో ప్రజలు పూనుకుంటే తప్ప ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు రావు.

# సమాఖ్య కాదు... యూనియన్!






మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పుడున్న రాష్ట్రాలు లేవు. అప్పట్లో మద్రాస్, బెంగాల్, బాంబే ప్రెసిడెన్సీలుబీ బిహార్, ఒరిస్సా, పంజాబ్ వంటి ప్రావిన్స్‌లుబీ వందలాది సంస్థానాలు ఉండేవి. 1949 నవంబర్‌లో మన రాజ్యాంగం ఆమోదం పొందిన తర్వాత వీటి స్థానంలో పరిపాలక విభాగాలుగా 'రాష్ట్రాలు' ఉనికిలోకి వచ్చాయి. రాజ్యాంగంలోని మొత్తం 395 ఆర్టికల్స్‌లో ఎక్కడా 'సమాఖ్య లేదా సమాఖ్య తత్వం'(ఫెడరల్ లేదా ఫెడరలిజం) ప్రస్తావనే లేదు. స్వాతంత్ర్యం రాకముందు ఫెడరల్ సర్వీస్ కమిషన్, ఫెడరల్ కోర్టులు ఉండేవి. ఆ తర్వాత వాటి స్థానే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సుప్రీంకోర్టులు వచ్చాయి. 1935 చట్టం ఒక విధమైన సమాఖ్య విధానాన్ని ప్రవేశపెట్టింది. దాన్ని పూర్తిగా సమాఖ్య అనలేం. రాజ్యాంగంలోని 3వ ఆర్టికల్ ప్రకారం... పార్లమెంట్ చట్టం చేయడం ద్వారా రాష్ట్రాలను విభజించడం కానీ, కలపడం కానీ, వాటి సరిహద్దులను మార్చడం కానీ చేయవచ్చు. ఉత్తరాఖండ్, తెలంగాణ వంటి రాష్ట్రాల ఏర్పాటు ఇందుకు మంచి ఉదాహరణ. అదేవిధంగా జమ్మూ కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడమూ తెలిసిందే. సమాఖ్య రాజ్యంలో రాష్ట్రాలకు ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఉదాహరణకు అమెరికాలో ప్రతి రాష్ట్రానికీ ప్రత్యేక రాజ్యాంగం ఉంది. ఎన్నికలు నిర్వహించడానికి ప్రత్యేక సంస్థ ఉంటుంది. అలాగే గవర్నర్లను ప్రజలే ఎన్నుకుంటారు. కానీ భారత్‌లో అలా కాదు. దీన్నిబట్టి మనది సమాఖ్య కాదు. బలమైన కేంద్రం ఉన్న యూనియన్ అని చెప్పవచ్చు. ఇటువంటి యూనియన్ ఉండాలనే అంబేడ్కర్, పటేల్ లాంటివారు వాంఛించారు. బలమైన కేంద్రం లేకపోతే రాష్ట్రాలు విడిపోయి దేశం ముక్కలవుతుందని వారు భావించారు. అందుకే రాజ్యాంగంలోని 356, 360, 362 ఆర్టికల్స్ రాష్ట్రాలపై కేంద్రానికి ఆధిపత్యాన్ని కట్ట బెట్టాయి. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించగలగడం ఈ ఆధిపత్యాన్నే సూచిస్తుంది. 6 దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో వంద పర్యాయాలకు పైగా రాష్టపతి పాలన విధించడం తెలిసిందే. రాజ్యాంగం... కేంద్ర అధికారాలు, రాష్ట్ర అధికారాలు, ఉమ్మడి అధికారాలు అని పేర్కొంటున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న అధికారాలను ఉపయోగించి కేంద్రం, రాష్ట్రాలు... రెండూ విడివిడిగా చట్టం చేస్తే అంతిమంగా కేంద్ర చట్టానిదే పైచేయి అవుతుందని రాజ్యాంగం పేర్కొంటున్నది. పైన పేర్కొన్న అనేక నిబంధనలు మనది సమాఖ్య రాజ్యం కాదనీ, యూనియన్ అనీ స్పష్టం చేస్తున్నాయి

## ప్రధాన రహదారులకు మహర్దశ: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, సెప్టెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న రోడ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేయడంతో పాటు తాజాగా మరికొన్ని మెయిన్ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమవరం నుండి దొంగపిండి, గూట్లపాడురేవు నుండి బర్రివానిపేట వరకు రోడ్డునిర్మాణ నిమిత్తం రూ. 35 కోట్లు, భీమవరం నుండి ఎల్.వి.ఎన్ పురం రోడ్డు వయా కొమరాడ అనాకోడేరు రోడ్డు నిర్మాణనిమిత్తం రూ 25 కోట్లు, భీమవరం నుండి పిప్పర వరకు రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 80 లక్షలు, చినఅమిరం నుండి గొల్లవానితిప్ప రోడ్డు నిర్మాణానికి మూడు కోట్లు, మొగల్తూరు –బేతపూడి రోడ్డుకు రూ రెండు కోట్లు, శృంగవృక్షం నుండి యమునా పల్లి వరకు రోడ్డు నిర్మాణానికి మూడుకోట్ల 20 లక్షల నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని తెలిపారు. సంబంధిత ఆర్ అండ్ బి శాఖమంత్రి దాడిశెట్టి రాజాతో ఫోన్లో మాట్లాడడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో, పట్టణంలోనూ సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టడం జరిగిందన్నారు. భీమవరం జిల్లాకేంద్రం కావడంతో కనెక్టింగ్ రోడ్ల నిర్మాణాలను వేగవంతంగా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు . దీనిలో భాగంగానే భీమవరం పట్టణానికి దారితీసే ప్రధాన రహదారులను కూడా నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు రహదారుల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని ప్రస్తుతం నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న రోడ్లకు సంబంధించి నిధులనుకూడా సకాలంలోనే మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధి అనేది శాశ్వత ప్రాతిపదికన చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం జరగాల్సిన రహదారులకు ప్రస్తుతం రోడ్ల నిర్మాణం జరుగుతుందని అధికారులు ఎప్పటికప్పుడు రోడ్ల నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ లోకేశ్వరరావు, డీఈలు రామరాజు, కిరణ్ కుమార్, జేఈ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషకాహారంపై అవగాహన కల్పించాలి



భీమవరం, సెప్టెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :సంపూర్ణ పోషకాహార పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలో ఐసిడిఎస్ పిడి, సిడిపిఓ లతో సంపూర్ణ పోషకాహార పథకం అమలు ఇతర పథకాలపై కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో, మండలాలలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి సంపూర్ణ పోషకాహార పథకం ప్రజలలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సంపూర్ణ పోషకాహార మాసోత్సవాలు ఈనెల 30 వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఈ మాసోత్సవాలలో సంపూర్ణ పోషకాహారం యొక్క ప్రాధాన్యత అందరికీ తెలిసేవిధంగా వర్క్ షాపులు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో సిడిపివోలు ముఖ్యపాత్ర పోషించాలని కలెక్టరు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పండుగ వాతావరణం సృష్టించడం ఆశావర్కర్లు వైయస్సార్ సంపూర్ణ పోషణ న్యూట్రిషన్ కిట్లను పంపిణీచేసి ఇచ్చిన వస్తువులను ఉపయోగించి సంపూర్ణ పోషకాహారం ఏవిధంగా పొందవచ్చునో వారికి వివరించాలని కలెక్టరు సూచించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో అందిస్తున్న రాగి, సజ్జ, జొన్న, అటుకులు, ఎండు ఖర్జూరం, బెల్లం, వేరుశనగ చిక్కీలు వంటి బలవర్ధకమైన ఆహారంతోపాటు పాలు, గుడ్లు వినియోగాన్ని వారికి వివరించాలని కలెక్టరు సూచించారు. వీటిపై ప్రదర్శనలను నిర్వహించాలని ప్రజాప్రతినిధులు , కమ్యూనిటీ ప్రభావశీలురను ఆహ్వానించడం ద్వారా సంపూర్ణ పోషకాహార పథకం యొక్క ప్రాముఖ్యతపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. పోషకాహార మహోత్సవాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఏఆహారం తీసుకోవాలో ఇంటింటికి వెళ్ళి వివరించాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో ఎక్కడా పోషకాహారలోపంతో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఎవరూ ఉండకూడదని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి బి. సుజాతరాణీ, సిడిపిఓలు వి. వాణి విజయరత్నం, సి హెచ్ ఇందిర, బి.ఊర్మిళ, టియల్ సరస్వతి, పిఆర్ రత్నకుమారి, మేరీ ఏలిజబెత్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# కమ్యూనిస్టులే కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపే నేతలు



వినుకొండ సెప్టెంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా వినుకొండ: దేశంలో బడుగు బలహీన వర్గాలు కార్మికులు కష్టజీవులు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పోరాడగలిగేది కమ్యూనిస్టులే నని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. స్థానిక వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో మంగళవారం నాడు సిపిఐ జాతీయ మహాసభల వాల్పోస్టర్లను విడుదల చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికలలో ఈ ప్రభుత్వాలకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఉందని దానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన అన్నారు. దేశం150 లక్షల కోట్ల రూపాయలు అప్పుల ఊబి లో ఉన్నదని మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల పాలు చేసి ఆర్థికంగా విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటుందని ఇటువంటి సమయంలో దేశంలోని లక్షలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రజల ఆస్తులను నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్షల కోట్లు ఆర్జించిన అంబానీ ఆదానీలకు కారు చౌకగా కట్టబెట్ట చూస్తున్నారని ఒకపక్క దేశంలో నిరుద్యోగం తాండవిస్తు ఉద్యోగ ఉపాధులు లేని నిరుద్యోగులు రోడ్ల వెంట కాళ్ళ అరిగేలా ఉద్యోగాల కోసం తిరుగుతుంటే మనకున్న బడా బడా పెద్ద పరిశ్రమలను పెట్టుబడిదారులు కార్పొరేట్ కంపెనీలకు అమ్మటం చాలా దారుణం అన్నారు నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారని ఉద్యోగాలు కల్పించవలసిన పరిశ్రమలను కాపాడుకోవడం కోసం పోరాడాలన్నారు ఉదాహరణకు మన రాష్ట్రంలోని భారీ పరిశ్రమ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ పోకడలకు వ్యతిరేకంగా మన రాష్ట్ర ప్రజలు కార్మికులు కూడా పోరాడుతున్నారని అన్నారు కరోనా కష్టకాలంలో ప్రజలు అనేక కష్టాలు పడి అల్లాడి బ్రతుకు జీవుడా అని బయటపడితే ఈనాడు రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక రకాల పన్నులు ప్రజలపై వడ్డించి ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, బస్సు చార్జీలు, కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, సామాన్య ప్రజలు వాడుకునే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రజల జీవన పరిస్థితులు విచ్ఛిన్నమైనవని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కలిసి వచ్చే వామపక్ష లౌకికవాద పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని ఈ నేపథ్యంలో అక్టోబర్ 14వ తేదీ నుండి 18 వ తేదీ వరకు విజయవాడ నగరంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24వ జాతీయ మహాసభలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఐదు రోజులపాటు జరిగే ఈ మహాసభల ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభలను భారీ ఎత్తున నిర్వహించాలని ఆహ్వాన సంఘం నిర్ణయించిందని ఆమేరకు పలనాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వామపక్ష శ్రేణులు కార్యకర్తలను ప్రజాసంఘాలను సర్వసన్నద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను సిపిఐ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ సీనియర్ నాయకులు పటాన్ లాల్ ఖాన్, సిపిఐ నాయకులు పవన్ కుమార్, విన్ని బోయిన వెంకటేశ్వర్లు, ఊట్ల రామారావు, సూరే అప్పారావు, సాంబయ్య, షేక్ కిషోర్, కె.మల్లికార్జునరావు, పొట్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ బాధిత చిన్నారులకు అండగా వంటెద్దు వెంకన్నాయుడు



అమలాపురం( ప్రజా పాలన):డాక్టర్ బి .ఆర్ . అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా హెచ్ఐవీ బాధిత చిన్నారులకు పోషకాహార వితరణ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంస్పందన హాలు లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి జనకల్యాణ్ సంస్థ వ్యవస్థాపకులు బి. నాగేశ్వరరావుఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనకళ్యా సంస్థ 2005 నుండి అమలాపురం డివిజన్ స్థాయిలో హెచ్ఐవీ /ఎయిడ్స్ వ్యక్తులకు పోషకాహారం కాల్సిలింగ్ మరియు రిఫరల్ సేవలు అందిస్తూ పని చెయ్యటం జరిగింది. అయితేఅమలాపురంలో ఏ. ఆర్ .టి. మందులు వాడుతున్న పిల్లలకు పోషకాహారం అనేదిచాలా ప్రాముఖ్యం కావున దాతలు ముందకు వచ్చి వితరణ ఇయ్యటం అభినందనీయమైనది. 2021 డిసెంబర్ నుండి హారిక దేవేందర్ దంపతులు ప్రారంభించిన పోషకాహార వితరణ కార్యక్రమం జల్లి సుజాత గృహమునందు మొదటగా ప్రారంభించారు. అనుబంధంగా వంటెద్దు వెంకయ్య నాయుడు చేస్తున్న కార్యక్రమమునను చేయూత నివ్వడం వారికి ద్వారా 45 మంది పిల్లలకు ఒక సంవత్సరం పాటు వితరణ నియ్యటం చాలా అభినందనీయమని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అభ్యర్థులు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు వంటేద్దు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ అమలాపురండివిజన్ స్థాయిలో సుమారు 80 మంది వరకు హెచ్ఐవీ – బాధిత పిల్లలు పోషకాహారం అవసరం అయి ఉన్నదని వారికి తప్పనిసరిగా పోషకాహారం అందించడానికి కృషి చేయటానికి ప్రయత్నిస్తాను. అంతేకాకుండా రాబోయే రోజుల్లో మరింత మందికి ఈ పోషకాహారం పంపిణీ కొనసాగించడానికి నా సాయి శక్తులాప్రయత్ని స్థానని తెలిపారు. సేవ కార్యకమాలు చేస్తున్న వెంకన్నాయుడునిజిల్లాకలెక్టరు అభినందించారు. అనంతరంపిల్లలకు కేక్ కట్ చేసి బాధితులకు అందించటం జరిగింది. కలెక్టర్ హిమాన్సు శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వపరంగా సాధ్యా-సాధ్యాలను పరిశీలించి హెచ్ఐవి పిల్లలకు అండగా వుండడానికి ప్రయత్నం చేస్తాను అని అన్నారు, అనంతరం పోషకాహారకిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రిషి,ప్రసాద్, శేఖర్ మరియు అదనపు జిల్లా విద్యాధికారి డాక్టర్ భరతలక్ష్మి , డి ఆర్ ఓ. సత్తిబాబు , సామాజిక సేవకురాలు జల్లి సుజాత,ఎం.ఎస్.ఆర్. కిషోర్ ,జన కళ్యాణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ ఎగ్గొట్టారు... పేదల కడుపు కొట్టారు

**పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీ.వీ.ఆంజనేయులు**



వినుకొండ సెప్టెంబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జి వి ఆంజనేయులు మాట్లాడుతూశాపంగ మారిన జగన్ ప్రభుత్వం మాకొద్దు... పోవాలి జగన్... రావలి చంద్రన్న అంటూ ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అనుసరించి రాష్ట్రంలోని ప్రతి తెల్ల రేషన్ కార్డు దారునికీ ఉచిత బియ్యాన్ని అందించాలి.కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని జగన్ రెడ్డి అడ్డగోలుగా బొక్కేసి పేదల కడుపుకొడుతున్నారు.జగన్ రెడ్డి అనుయాయుల ద్వారా అక్రమ మార్గాల్లో రీసైక్లింగ్ చేసి తమ సొంత వారి పోర్టుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేద వాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా అడుగులు వేశాం.కానీ నేడు ఆహార భద్రతా చట్టానికి తూట్లు పొడుస్తూ, పేదల తిండిని కూడా జగన్ రెడ్డి గ్యాంగ్ పందికొక్కుల్లా బొక్కేస్తున్నారు.కరోనా సమయంలో పేదలందరికీ ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజజన పథకం ఇచ్చే బియ్యాన్ని కూడా పక్కదారి పట్టిస్తున్నారు.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రతి తెల్ల రేషన్ కార్డు దారుడికీ ఉచిత బియ్యం ఇస్తుంటే, జగన్ రెడ్డి మాత్రం కేంద్రం కార్డులకు మాత్రమేనంటూ పేదల్ని ముంచేశాడు.పేదలకు పంపిణీ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యంలో గత మూడేళ్లలో సుమారు రూ.5వేల కోట్ల విలువ చేసే 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జగన్ రెడ్డి గ్యాంగ్ దోచేసింది.పేదలకు రేషన్ కార్డులు దూరం చేయడం ద్వారా రూ.2000 కోట్లు ..మూడేళ్ల పాలనలో మొత్తంగా రూ.7వేల కోట్లకు పైగా విలువైన రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, విదేశాలకు ఎగుమతి చేసి తినేశారు.2018-19 లో టీడీపీ పాలనలో ఏపీ నుండి 18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అవ్వగా, 2020-21లో జగన్ రెడ్డి పాలనలో ఒక్క ఏడాదే 31.51 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశారు.టీడీపీ హయంలో కంటే పంటల దిగుబడులు తగ్గాయని చెబుతూనే 13.50 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ బియ్యం ఎగుమతి చేశారు.పెరిగిన బియ్యం ఎగుమతుల్లో అధిక భాగం పేదలకు పంచకుండా బొక్కేసిన బియ్యమే.పేదలకు పంచాల్సిన బియ్యాన్ని వాలంటీర్లు, రేషన్ పంపిణీ చేసే వాహన నిర్వాహకుల ద్వారా కొనుగోలు చేసి అధికార పార్టీ నేతలు పాలిషింగ్ కు అక్రమంగా పంపిస్తున్నారు.అలా పాలిష్ చేసి వాటిని కాకినాడ, కృష్ణపట్నం, చైన్నై, ముంబై పోర్టులకు తరలించి అక్కడ నుండి శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, సింగపూర్ సహా పలు ఆఫ్రికా దేశాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు.టీడీపీ అధికారంలోకి రాగానే రేషన్ బియ్యం మాఫియా పై సమగ్ర విచారణ జరిపించి అక్రమార్కుల్ని జైలుకు పంపుతామని హెచ్చరించారు

## ఇంటర్ సెల్ తో తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య సాంకేతిక విద్యాశాఖ ఎంవోయూ

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య , సాంకేతిక విద్యాశాఖ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన కెరీర్ ఎదుగుదల అవకాశాలను సృష్టించడానికి ఎప్పుడూ కృషి చేస్తుంది . ఇది గణనీయమైన పురోగతి సాధిస్తూనే ఉంది . ఇప్పుడు ఆన్ లైన్ మెంటారింగ్ కోసం ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ మరియు ఎస్ఏఏఎస్ ఆధారిత ప్లాట్ ఫామ్ అయిన ఇంటర్సెల్తో కలిసి పనిచేస్తోంది . ఉపాధి కల్పనకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ( సీసీఈటీఎస్ ) తో ఇంటర్ సెల్ ఎంవోయూ కుదుర్చుకుంది.విద్యార్థులు ఇంటర్సెల్ ప్లాట్ఫాంపై తమ సంబంధిత రంగాల్లోని నిపుణుల నుంచి గైడెన్స్ / కెరీర్ కౌన్సిలింగ్ పొందుతారు . రాష్ట్రంలోని గుర్తింపు పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మెంటారింగ్ సిస్టమ్ అమలుకు అవసరమైన సహాయాన్ని మద్దతును సీసీఈటీఎస్ అందిస్తుంది .ఇంటర్సెల్ వర్చువల్ మెంటార్ నెట్వర్క్ విద్యార్థులు , యువ వృత్తినిపుణులు ప్రపంచవ్యాప్తంగా మెంటార్లతో కనెక్ట్ కావడానికి ఒక నిర్మాణాత్మక వేదికను అందిస్తుంది .ఈ ఎంవోయూ మూడు సంవత్సరాల కాలానికి చెల్లుబాటు అవుతుంది . ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ ఐఎఎస్ కమీషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ మరియు సాంకేతిక విద్య తెలంగాణ ప్రభుత్వం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కెరీర్ అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికింది . ఇంటర్సెల్ లో ఈ భాగస్వామ్యం మన రాష్ట్ర విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును నిర్మించాలన్న మా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుంది అని చెప్పారు . ఇంటర్సెల్ వ్యవస్థాపకుడు సీఈవో అరుణభ్ వర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య తెలంగాణ విద్యాశాఖ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ కెరీర్ పురోభివృద్ధికి తోడ్పడటానికే మేం ఎదురు చూస్తున్నామని మా ప్లాట్ఫాంతో విద్యార్థులు విభిన్న రంగాల్లోని అత్యుత్తమ కెరీర్ మెంటార్లను యాక్సెస్ చేసుకుంటారన్నారు . కెరీర్ విజయానికి మార్గనిర్దేశం చేయడానికి అందుబాటులో ఉంటారు అని చెప్పారు .

## రఘురామకు ప్రాణహాని ఉందా...?

**రక్షణ కల్పించాలంటూ ఎంపీల లెటర్**

విజయవాడ, సెప్టెంబర్ 6, :వైసీపీ రెబల్ ఎంపీకి ప్రాణహాని ఉందంటూ దాదాపు 70 మంది ఎంపీలు ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. సొంత పార్టీ నుంచే ఆయన ప్రాణానికి ముప్పు ఉందన్న ఆందోళనను వారా లేఖలో వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఎంపీ రఘురామకృష్ణం రాజు వెల్లడించారు. ఆయనకు తన సొంత నియోజకవర్గంలో పర్యటించే పరిస్థితి లేదని వారా లేఖలో పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ భీమవరంలో అల్లూర విగ్రహావిష్కరణకు హాజరైన సంగతి తెలసిందే. ఈ సందర్భంగా ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు బయలు దేరిన రఘురామకృష్ణం రాజులను ఆయన ప్రయాణిస్తున్న రైలు బోగీని దగ్ధం చేసైనా హతమార్చాలని చూశారని ఆ ఎంపీలు ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. తనను హత్య చేయడానికి ప్రయత్నించారని, అంతకు ముందు సీఐడీ కస్టడీలో చిత్ర హింసలకు గురి చేశారనీ పేర్కొంటూ రఘురామరాజు గతంలో ఎంపీలకు లేఖలు రాసిన సంగతి విదితమే. ఆ లేఖలకు స్పందించిన వివిధ పార్టీలకు చెందిన దాదాపు 70 మంది ఎంపీలు ప్రధానికి లేఖ రాశారు.అలాగే కనీసం ఏడుగురు కేంద్ర మంత్రులు కూడా ఇదే విషయాన్ని లేఖ ద్వారా కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించిన ఆయన తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ తీరు హింసే నా ఆయుధం, హింసే నామార్గం అన్నట్లుగా ఉందని అన్నారు. అన్న క్యాంటీన్ల ధ్వసం ఘటనలను చూస్తుంటే ఈ ప్రభుత్వానికేమైంది అనిపించక మానదన్నారు.అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను ధ్వంసం చేయడం అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని విమర్శించారు. పరిస్థితులు ఇలాగే ఉంటే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలన్న డిమాండ్ ముందుకు వచ్చే పరిస్థితి అనివార్యమౌతుందన్నారు. ఏపీ ప్రభుత్వానికి కోర్టుల మీద కానీ, కోర్టు తీర్పుల మీద కానీ గౌరవం ఉన్నట్లు కనబడటం లేదన్నారు.ఇక రిషి కొండ తవ్వకం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు మరీ దారుణంగా ఉందన్నారు. రిషికొండపై ప్రకృతి విధ్వంసానికి సంబంధించి తాను సుప్రీం కోర్టును ఆశ్రయించగా, హైకోర్టులో ఉన్న కేసులో ఇంప్లీడ్ కావాలని సూచించిందని పేర్కొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా హెచ్ఐవీ బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ



అమలాపురం, సెప్టెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి): హెచ్ఐవీ బాధిత పిల్లలకు పోషకాహారం అందేలా తనవంతు కృషి చేస్తానని అంబేద్కర్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. అమలాపురం కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన హెచ్ఐవీ బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని బాధిత పిల్లలకు పోషకాహార కిట్లను అందజేశారు. ముందుగా కలెక్టర్ హిమాన్షు బాధిత పిల్లలతో కేక్ కట్ చేయించి మాట్లాడుతూ హెచ్ఐవీ బాధిత పిల్లలకు పోషకాహార పింపిణీ చేయడానికి ముందుకు వచ్చిన జనకళ్యాణ్ సంస్థ అలాగే దాత వంటెద్దు వెంకన్నాయుడు లయూా అభినందనలు తెలియజేసారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జనకళ్యాణ్ వెల్ఫేర్ సంస్థ వ్యవస్థాపకులు బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ హారిక దేవేందర్ దంపతులు ప్రారంభించిన పోషకాహార వితరణ కార్యక్రమం అనుబంధంగా ఒక సంవత్సరం పాటు బాధిత పిల్లలకు పోషకాహారం పంపిణీ చేయనున్న అమలాపురం వై ఎస్ ఆర్ సీపీ నాయకులు వంటెద్దు వెంకన్నయుడు అభినందనీయుల న్నారు. తమ సంస్థ 2005 నుండి అమలాపురం డివిజన్ స్థాయిలో హెచ్ఐవీ / ఎయిడ్స్ వ్యక్తులకు పోషకాహారం, కౌన్సిలింగ్ మరియు రిఫరల్ సేవలు అందిస్తూ పని చెయ్యటం జరిగుతుందాన్నారు. అయితేఅమలాపురంలో మందులు వాడుతున్న పిల్లలకు పోషకాహారం అనేది చాలా ప్రాముఖ్యం. కావున దాతలు ముందుకు వచ్చి వితరణ ఇవ్వటం చాలా అభినందనీయమన్నారు. అనంతరం వంటెద్దు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ 45 మంది పిల్లలకు ఒక సంవత్సరం పాటు వితరణ నియ్యటం చాలా ఆనందంగా ఉందని అమలాపురం డివిజన్ స్థాయిలో సుమారు 80 మంది వరకు హెచ్ఐవీ బాధిత పిల్లలు పోషకాహారం అవసరం అయి ఉన్నారు. అని వారికి తప్పనిసరిగా పోషకాహారం అందించడాని కృషి చేస్తానన్నారు. తదనంతరం జనకళ్యాణ్ ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీను మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా పని చేసిన రవిచంద్ర జిల్లా లో హెచ్ఐవీ / ఎయిడ్స్ పిల్లలకు సుమారు జిల్లా రెవెన్యూ ఉద్యోగులు అందరిని ఇన్వాల్వ్ చేస్తూ స్పాన్సర్ షిప్ ప్రోగ్రాం ఒక కొత్త ఆలోచనతో చేపట్టం జరిగిందని, అమలాపు రంలో ఆర్డీఓ సంపత్ కుమార్ కుడా 25 మంది పిల్లలకు ప్రతి నెల స్పాన్సర్ షిప్ కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందని తెలియ జేసారు. ముఖ్యంగా పిల్లలకు విద్య, పోషకాహారం మరియు ఆరోగ్యం విషయంలో ఈ స్పాన్సర్ షిప్ అనేది ఉపయోగకరంగా ఉండేదని ఈ సభముఖంగా దాతలను మరియు ప్రభుత్య అధికారులను అభ్యర్ధిస్తున్నది ఏమనగా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హెచ్ఐవీ / ఎయిడ్స్ పిల్లలను చేయుత ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో దాతలు రిషి,ప్రసాద్, శేఖర్ మరియు అదనపు జిల్లా విద్యాధికారి డాక్టర్ భరతలక్ష్మి, %ణ=ా% సత్తిబాబు, సామాజిక సేవకురాలు జల్లి సుజాత,%వీ.ా.=%. కిషోర్, ఏరియా హాస్పిటల్ కౌన్సిలర్ కవిత, జనకళ్యాణ్ సిబ్బంది సత్యనారాయణ, ఏఎన్ఎం వెంకటరమణ, శాంతి, సునీత, దొరబాబు, వైఆర్ జి కేర్ సిబ్బంది ధనలక్ష్మి, సుందరి, ఏడుకొండలు, బీర బాలరాజు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే సందర్భంగా చిరు సత్కారం



కారంపూడి... సెప్టెంబర్06..ప్రజాపాలన.. ప్రతినిధి....పట్టణం లో నీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో సత్యసాయి కళ్యాణ మండపంలో ఏపీ హైలెట్స్. కలంకౌంటర్, రిపోర్టర్ బవిరి శెట్టి రామారావు, ప్రజా పాలన రిపోర్టర్ సముద్రాల సాయి, ఎం ఆర్ ఆర్ న్యూస్ రిపోర్టర్ సూరే వెంకట నాగేశ్వరావుకు కారంపూడి వాసవి క్లబ్ వనిత వారు జర్నలిస్ట్ డే సందర్భంగా చిరు సత్కార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు ఆతుకూరి. సరస్వతి ప్రధాన కార్యదర్శి గుండా. మల్లేశ్వరి జోన్ చైర్మన్ ఏచూరి .విజయలక్ష్మి ఉపాధ్యక్షులు గుండా ప్రసన్న, గుండా. సంధ్యారాణి మరియు వనిత క్లబ్ సభ్యులు సత్య సాయి ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దారి మళ్లుతున్న ఎర్రచందనం




తిరుపతి, సెప్టెంబర్ 6, :రెడ్ శ్యాండిల్ టాస్క్ ఫోర్స్. శేషచలంలోని ఎర్రచందనం పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దళం. కాని ఇప్పుడు అ శాఖ ఉందా లేదా అనే పరిస్థితి కనిపిస్తోంది. ఆ స్థాయిలో దాని పనితీరు ఉందనే విమర్శలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం వెంకన్న కొలువున్న శేషాచలం అడవులకు ఇంకో ప్రత్యేకత వుంది. ప్రపంచంలో శేషాచలం అడవుల్లో మాత్రమే ఎర్రచందనపు చెట్లు పెరుగుతాయి. చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల పరిధిలో 5.2లక్షల హెక్టార్లలో ఈ అడవి విస్తరించి వుంది. ఎంతో విశిష్ట గుణాలను కలిగి ఉన్న ఎర్రచందనానికి వీటికి విదేశీ మార్కెట్ లోచాలా డిమాండ్ ఉంది. దీంతో, ప్రతి ఏటా రెండు వేల టన్నులకు పైగా ఎర్రచందనం చెన్నై, ముంబై, కోల్ కతా, ట్యూటికోరిన్ రేవుల మీదుగా నేపాల్, టిబెట్ లకు, అక్కడి నుంచి చైనాకు కూడా రవాణా అవుతోంది. ఉపాధి లేక ఖాళీగా ఉన్న వారిని కూలీలుగా నియమించుకుని ఎర్రచందనం అక్రమ రవాణాను ఒక వ్యాపారంగా మార్చేశారు. లారీ క్లీనర్లుగా జీవితం ప్రారంభించిన వారు స్మగ్లర్లుగా మారి వందల కోట్లు సంపాదించారు. ఇక తమిళనాడులో అయితే స్మగ్లర్లు దుబాయి కేంద్రంగా పనిచేస్తున్నారు. 10సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం అక్రమ రవాణా జరిగిందని సమాచారం. శేషాచలంలో స్మగ్లర్లుకు, పోలీసులకు మధ్య రాళ్ళ దాడులు, ఆత్మరక్షణ కోసం గాల్లో కాల్పులు ఒకప్పుడు సర్వసాధరణం. స్మగ్లర్ల కోసం ఛేజింగ్ సీన్లు కామన్ గా కనిపించేవి. గత ప్రభుత్వ హయాంలో ఎర్రచందనాన్ని కాపాడేందుకు రెడ్ శాండల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ పేరిట ప్రత్యేకంగా ఓ విభాగాన్నే గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కూడా కేటాయించి ఐజీ స్థాయి పోలీసు ఉన్నతాధికారిని అధిపతిగా నియమించింది. ఈ టాస్క్‌ఫోర్స్ చురుగ్గా పనిచేయడమే కాకుండా తమిళనాడు కూలీల ఎన్‌కౌంటర్‌తో స్మగ్లర్లకు వణుకు పుట్టించింది.ప్రభుత్వం మారాక ఈ టాస్క్‌ఫోర్స్ నిస్తేజమైపోయిందని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గతంలో టాస్క్ ఫోర్స్ కు ఐజీ స్దాయి అధికారి ఉండేవారని ఇప్పుడు ఆ పోస్టు ఖాళీగా పెట్టారని జనసేన నేత నాదెండ్ల మనోహర్ మొన్నటి తిరుపతి పర్యటన సమయంలో విమర్శించారు.ఈ ప్రాంతంలో ఒకనాటి స్మగ్లర్లు ఇప్పుడు నేతలు, ప్రజాప్రతినిధులుగా రూపాంతరం చెందారట. ఎర్రచందనం స్మగ్లర్లుగా చాలా కేసుల్లో చిక్కుకుని జైలుకు వెళ్లొచ్చిన వారు ఇప్పుడు అధికార పార్టీలో స్థానిక నాయకులుగా ఎదిగారట. ఇంకొందరు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా కూడా గెలిచేశారు. స్మగ్లింగ్‌లో అధికార పార్టీ నేతల ప్రమేయం ఉండటంతోనే పోలీసు, అటవీ శాఖలు నిఘా, నిరోధక చర్యలు తగ్గించేశాయట. ఇంతలా జనసేన పార్టీ నేత టాస్క్ ఫోర్స్ పై విమర్శలు గుప్పించినా అక్కడి అధికారుల్లో కాని అధికార పార్టీ నేతల్లో కాని స్పందన లేకపోవటం, జిల్లాలో హాట్ టాపిక్ మారిందట. గతంలో పెట్టే కేసులు సంఖ్యకు, పట్టుకునే ఎర్రచందనానికి ఇప్పటికి పొంతన లేకుండా పోయింది. ఇప్పుడు అ దూకుడు ఎందుకు లేదన్న ప్రశ్నలకు సమాధానం చెప్పేవారే లేరంటున్నారట. ఒకప్పుడు నిరంతర కూంబింగ్‌లతో, శేషాచలం అడవుల్లో క్యాంపులతో స్మగ్లర్లను, తమిళ కూలీలను హడలెత్తించిన టాస్క్‌ఫోర్స్ సాయుధ బలగాలు, ఇప్పుడు అరుదుగా తప్ప కార్యాలయం దాటి వెలుపలికి రావడం లేదని టిడిపి నేతలు తీవ్ర స్థాయిలోఆరోపణలు చేస్తున్నారు. అయినప్పటికీ, అధికారులు పట్టించుకోవటం లేదని టాస్క్ ఫోర్స్ సైలెంట్ మోడ్ లోనే ఉందనే టాక్? గట్టిగానే వినపడుతోంది. ఇప్పటికైనా వస్తున్న విమర్శలకు సమాధానం చెబుతారా లేక సైలెంట్ గానే ఉంటారా అన్నది ప్రశ్నగానే మారింది.

# వైసీపీ గూటికి ముద్రగడ...?




కాకినాడ, సెప్టెంబర్ 6, :సుదీర్ఘకాలంలో రాజకీయాల్లో ఉన్న కుటుంబం అది.గెలుపోటములకు సంబంధం లేకుండా జనాలతో కలిసి ఉన్నారు.అలాంటి ఫ్యామిలీ చేరితే స్థానికంగా పార్టీకి తిరుగుండదని వైసీపీ భావిస్తోందా?ఫ్యాన్ కిందకి వెళ్లిపోవటానికి ఆ ఫ్యామిలీ కూడా సిద్ధం అవుతోందా?ముద్రగడ కుటుంబం అడుగులెటు పడుతున్నాయి.1978 నుంచి 1989 వరకు నాలుగు సార్లు ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండుసార్లు మంత్రిగా చేసిన అనుభవం కూడా ఉంది 1994 లో తొలిసారి ఓటమి చెందిన ఆయన 1999, 2004 ఎన్నికల్లో కాకినాడ నుంచి ఎంపీ గా పోటీ చేయగా ఒక సారి గెలిచి మరొక సారి ఓడిపోయారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో 2009 లో కాంగ్రెస్ తరపున ప్రత్తిపాడు నుంచి పోటీ చేయమని ఆఫర్ వచ్చింది. తనను ఓడించిన ప్రత్తిపాడులో మళ్ళీ పోటీ చేయనని పిఠాపురంలో అదృష్టం పరిష్కరించుకున్నారు. కానీ ప్లేస్ మారినా రిజల్ట్ మాత్రం మారలేదు. ఏమైందో ఏమో 2014 లో ఏదో ఒక పార్టీ తరపున బరిలో దిగుదామని చివరి వరకు ప్రయత్నం చేసి మళ్లీ ప్రత్తిపాడు బరిలో ఇండిపెండెంట్ గా పోటీచేసినా నెగ్గలేకపోయారు ముద్రగడ.ఈ ఓటమి తర్వాత కాపు ఉద్యమానికి నాయకత్వం వహించారు ఈ మాజీ మంత్రి. 1978 నుంచి 2014 వరకు యాక్టివ్ పాలిటిక్స్ చేసిన ఆయన తర్వాత లేఖలకే పరిమితమయ్యారు. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మధ్యలో ఒకటి రెండు సార్లు వైసీపీలో చేరుతారని ప్రచారం కూడా జరిగింది. కానీ పొలిటికల్ గా ఎటువంటి స్టెప్ తీసుకోలేదు. ముద్రగడకు ఇద్దరు కొడుకులు బాలు, గిరిబాబు. బాలు అనారోగ్యంతో పెద్దగా యాక్టివ్ గా ఉండడు రెండో కొడుకు గిరిబాబు రాజకీయాలు వైపు చూస్తున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉంటుంది. కాకినాడ ఎంపీ నియోజక వర్గ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో కాపు ఓటర్లే డిసైడింగ్ ఫ్యాక్టర్ గా ఉంటారు. ప్రస్తుతం ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలు లో ఆరుగురు కాపు ఎమ్మెల్యేలే. కొన్ని దశాబ్దాలుగా ఎంపీ స్థానం పార్టీలతో సంబంధం లేకుండా ఆ వర్గం ఖాతాలో పడుతోంది. జిల్లాలో జనసేన ప్రభావం కూడా కొన్ని నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉంటుంది. ఈ లెక్కలన్నీ వేసుకున్న అధికార పార్టీ పెద్దలు వచ్చే ఎన్నికల్లో ముద్రగడ ఫ్యామిలీని ప్రతిపాడు బరిలో నిలపడానికి ప్రయత్నాలు చేస్తున్నారట. దానికి సంబంధించి జిల్లా నేతలు ముద్రగడ దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లారట. కానీ, తనకు మళ్ళీ రాజకీయాల్లో వచ్చే ఆలోచన లేదని తేల్చి చెప్పారట. దాంతో అధికార పార్టీ నేతలు ప్లాన్ బి అమలు చేస్తున్నారనేగుసగుసలు వినిపిస్తున్నాయి.ప్లాన్ బీ లో భాగంగా పద్మనాభం చిన్న కొడుకు గిరిబాబుకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారట వైసీపీ నేతలు. మీరు పార్టీలోకి రండి పెద్దాయనను వెనకనుంచి మద్దతు ఇవ్వమనండి మిగతాదంతా మేము చూసుకుంటామని అన్నారట. దాంతో గిరిబాబు తండ్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లారనే టాక్ నడుస్తోంది. ప్రత్తిపాడు లో ప్రస్తుతం వైసీపీ పరిస్థితి మూడు వర్గాలు ఆరు గుంపులుగా తయారైంది. ఇక్కడ ఎమ్మెల్యేగా పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా ఉన్నారు. 2014లో ఇక్కడి నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యే గెలిచిన వరుపుల సుబ్బారావు ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వేరే పార్టీలోకి వెళ్లి 2019 లో అక్కడ సీటు రాకపోవడంతో తిరిగి ఫ్యాన్ కిందకు చేరిపోయారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఎవరి వర్గం వారు మెయింటైన్ చేస్తున్నారు. దాంతో వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే వీటన్నింటికీ చెక్ పెట్టాలని లెక్కలు వేస్తున్నారట. అధికార పార్టీ ఇచ్చిన ఆఫర్ తో ముద్రగడ కొడుకు వైసీపీలో చేరటానికి పావులు కదుపుతున్నారట. మేం వైసీపీలో చేరతాం.మీరు వెనుక నుంచి నడిపించండి అని ముద్రగడకు చెప్పున్నాడట..175సీట్లు టార్గెట్ పెట్టుకున్న వైసీపీ ఇప్పటినుంచే ఎన్నికల ఎత్తుగడలు వేస్తోందని ముద్రగడ ఫ్యామిలీపై పెట్టిన ఫోకస్ తో అర్థమవుతోంది. కాపునేతగా ముద్రగడ ఫాలోయింగ్ రాష్ట్ర వ్యాప్తంగా కలిసిరావాలంటే, ఆ ఫ్యామిలీ నుంచి పార్టీలోకి ఎవరో ఒకరు చేరితే మంచిదనే ఆలోచన వైసీపీలో ఉంది. ఎంత ప్రయత్నించినా పెద్దాయన ఒకే చెప్పకపోవటంతో, ప్రత్యామ్నాయంగా, ఆయన ఇంట్లోంచే ఇంకొకరిని లాగాలని చూస్తోంది. అది సక్సెస్ అయితే, ఉభయగోదావరి జిల్లాల్లో జనసేన దూకుడుకి కళ్లెం వేయవచ్చునేదే వైసీపీ స్ట్రాటెజీగా కనిపిస్తోంది.మొత్తానికి ముద్రగడ ఫ్యామిలీని పార్టీలోకి తీసుకు రావడానికి వైసీపీ గట్టి ప్రయత్నాలే చేస్తోందని టాక్ వినిపిస్తోంది.. ఆయన కొడుకు ద్వారా కథ నడుపుతోంది. ఈ మొత్తం వ్యవహారానికి ముద్రగడ కూడా ఓకే చెప్పినట్లు చెవులు కోరుక్కోంటున్నారు అనుచరులు. మరి ఈ ఎపిసోడ్ కి ఎప్పటికీ ఎండ్ కార్డు పడుతుందో చూడాలి..

# మరో ఫేక్ పోలీస్ స్టోరీ..!



విజయవాడ, సెప్టెంబర్ 6,:ఆంధ్రప్రదేశ్ పోలీసుల చెప్పే కథలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. ఇలా కూడా జరుగుతుందా అని అసలు ఏమీ తెలియని వాళ్లు కూడా ఆశ్చర్యపోయేలా కథలు ఉంటాయి. ఇలాంటివి చెప్పడానికి నేర పరిశోధనల్లో ఢక్కా మొక్కీలు తిన్న ఐపీఎస్‌లు సైతం ఎందుకు సంకోచించడం లేదో ఎవరికీ అర్థం కాదు. తాజాగా విజయవాడ సీపీ క్రాంతి రాణా.. టీడీపీ కార్పొరేటర్ భర్త అయిన చెన్నుపాటి గాంధీపై జరిగిన దాడి గురించి చెప్పిన కథ కూడా అంతే పేలవంగా.. కామెడీగా ఉంది. క్షణికావేశలో జరిగిన దాడి అని.. కేవలం చేతుల్తో కొట్టడం వల్లనే ఓ కన్ను పోయేలా దెబ్బతగిలిందని సీపీ క్రాంతి రాణా టాటా చెప్పుకొచ్చారు. దీనికి వైద్యులు ఇచ్చిన నివేదిక కూడా ఉందని చెప్పుకొచ్చారు. చేత్తో కొడితే కనుగుడ్డు పగిలిపోయి రక్తం రావడం వంటి సీన్లు సినిమాల్లో చూసి ఉంటారు కానీ.. నిజంగా అది సాధ్యమని ఎవరూ అనుకోరు. చేతులతో ఎన్ని సార్లు కొట్టినా గాయాలు అవుతాయని కూడా ఎవరూ అనుకోరు. బలమైన ఆయుధంతో కొట్టినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నా .. పోలీసులు మాత్రం ఆయుధాలేమీ వాడలేదని చెబుతున్నారు. ఎందుకు వాగ్వాదం జరిగిందో సీపీ చెప్పలేదు కానీ.. అది క్షణికావేశంలో జరిగిన దాడి అని కొట్టిన వాళ్లని సమర్థించేలా మాట్లాడారు. నిజానికి చెన్నుపాటి గాంధీపై దాడికి.. రెక్కీ కూడా నిర్వహించారన్న ఆరోపణలు ఉన్నాయి. వాటికి సంబంధించిన సీసీ ఫుటేజీలూ ఉన్నాయని చెబుతున్నారు. కానీ సీపీ మాత్రం వైసీపీ నేతలను వీలైనంత వేగంగా బయటపడేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఈ దాడి కుట్ర పూరితంగా .. ఉద్దేశపూర్వకంగా టీడీపీ శ్రేణుల్ని భయభ్రాంతులకు గురి చేయడానికి చేశారని.. టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో రెండు సార్లు టీడీపీ నేత పట్టాభి ఇంటిపై దాడి జరిగింది. నిందితుల్ని అరెస్ట్ చేయలేదు. పట్టపగలు నేరాలు..ఘోరాలు జరుగుతున్నా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా దారుణమైన ఘటనలు జరిగితే.. అవన్నీ సర్వ సాధారణం అన్నట్లుగా డీజీపీ కూడా మాట్లాడుతున్నారు. ఇక ఇలాంటి పోలీసింగ్ ఉంటే.. నేరస్తులకు. దాడులు చేసే వారికి భయం ఎక్కడ ఉంటుంది?

# టీచర్లకు యాప్ కష్టాలు




విజయవాడ, సెప్టెంబర్ 6, :కాలం మారుతోన్నకొద్దీ సాంకేతికత ఇబ్బందికరంగా మారుతోంది. మొబైల్, యాప్‌ల రాజ్యం ఇది. ప్రతీదీ యాప్‌లకు అనుసంధానం చేయడం మీద దృష్టిసారిస్తున్నారంతా. బడికి ఉపాధ్యాయుల రాకపోకల గురించి తెలుసుకోవడానికి ఫేస్ రికగ్నిషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం పెట్టిన నిబంధన ఉపాధ్యాయుల్లో ఆగ్రహం రెండింతలు చేసింది. అసలే జీతబత్యాలు, ట్రాన్స్‌ఫర్ల విషయాల్లో ప్రభుత్వ నియమ నిబంధనలతో సతమతమవుతున్న ఉపాధ్యాయులకు ఇపుడు ఈ యాప్ మరింత తలభారంగా మారింది.ఉపాధ్యాయుల మీద బైండోవర్, అక్రమకేసులు, నోటీసులనిస్తూ అప్రజా స్వామికంగా ప్రభుత్వం వ్యవహ రిస్తున్న తీరుపై ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఉపా ధ్యాయ సంఘాల నేతలు అన్నారు. ప్రభుత్వం సొంత ఫోన్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు వేసేలా ఒత్తి డి చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. యాప్ గురించి ప్రభుత్వంతో యుద్ధానికి తలపడ్డారు. పరిస్థితులు గ్రహించిన జగన్ సర్కార్ యాప్ నిబం ధన అంశాన్ని మరోసారి పరిశీలిస్తామని, లోపాలు సవరించి నిర్ణయం తెలియజేస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. దీంతో ఉపాధ్యాయులు కాస్తంత మెతకబడ్డారు. కానీ ప్రభుత్వం చెప్పినట్టుగా ఇచ్చిన హామీని విస్మరించింది. దాన్ని గురించి అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో ఉపాధ్యా యులు తాడోపేడో తేల్చుకోవాలన్న నిర్ణయానికి వచ్చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల అవలంబి స్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రభుత్వ సత్కా రాలు, సన్మానాలు తిరస్కరించారు. ప్రభుత్వ యాప్ విద్యార్థులకు అస్త్రంగా మారితేనే మరీ తలనొప్పి. ఒకవేళ యాప్‌లో గడ్డం ఉన్నపుడు చూసిన ఉపాధ్యాయుడికి గడ్డం లేకుండా కనపడితే అటెండెన్స్ సమయంలో ఫేస్ గుర్తుపట్ట లేదని తిర స్కరిస్తే వచ్చే ఇబ్బంది అంతా యింతా కాదని విద్యార్థులు సరదాగా యాప్‌ల మీద నెట్‌లో జోక్స్ పంచుకుంటున్నారు. యాప్ అనేది నిరంతరం బ్రహ్మాండంగా పనిచేస్తుందన్ననమ్మకం ఎవరు ఇస్తారు. నిరం తరం లోపాలు ఉండవన్న గ్యారంటీ లేదు. ఇలాంటి అర్ధరహిత విధానాలను అమలుచేసి జగన్ సర్కార్ తన తెలివిని స్వయంగా బయటపెట్టుకుంది.

# కెఎల్ఆర్ విద్యా సంస్థల సేవలు చిరస్మరణీయం

## రాజయోగిని బ్రహ్మాకుమారి పద్మజ



పాల్వంచ,ప్రజాపాలన ప్రతినిధి: కెఎల్ఆర్ ఇందిరప్రియదర్శిని పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించినది పాల్వంచ శాఖ బ్రహ్మాకుమారి రాజయోగిని పద్మజ లక్ష్మరెడ్డి లక్ష్యాన్ని నెరవేర్చడమే మా లక్ష్యందిప్రిన్సిపాల్ సుమతి. కెఎల్ఆర్ విద్యా సంస్థల అధినేత ఛైర్మెన్ నాగమణి కృతజ్ఞతలు దిబ్రహ్మాకుమారి రాజయోగిని పద్మజ టీచర్స్ డే సందర్భంగా పాల్వంచ రాజయోగిని బ్రహ్మాకుమారి పద్మజ ఆధ్వర్యంలో కెఎల్ఆర్ ఇందిర ప్రియదర్శిని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజయోగిని బ్రహ్మాకుమారి పద్మజ మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలిపారులక్ష్మరెడ్డి గొప్ప విద్యాదాత ఆకలి వేస్తే అన్నం ఎవరైనా అందిస్తారు కానీ జ్ఞానాన్ని ఎవ్వరూ ఇవ్వరు. అలాంటి అక్షర జ్ఞానం ప్రతి ఒక్కరికీ అందాలి అనే లక్ష్యంతో కెఎల్ఆర్ విద్యా సంస్థలు స్థాపించారు ఎందరో పేద విద్యార్థులు వారి పాలిట దేవుడిగా భావిస్తారు. అలాంటి గొప్ప వ్యక్తీ ఈ రోజు భౌతికంగా మన మధ్యన లేకపోయినా వారి ఆశయాన్ని , లక్ష్యాన్ని సాధించడానికి వారి సతీమణి నాగమణి గారు ఛాలెంజ్ గా తీసుకొని అద్భుతంగా నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే కెఎల్ఆర్ విద్యా సంస్థల సేవలు చిరస్మరణీయం అని పద్మజ అన్నారు. అక్షరజ్ఞానంతో ఉపాధ్యాయులు ఆత్మజ్ఞానంతో బ్రహ్మాకుమారిలు సమాజ హితం కోసం ఎంతో భాధ్యతను నిర్వరిస్తునారని తెలిపారుప్రతి విద్యార్థినీ విద్యార్థులకు వారికి నచ్చిన టీచర్స్ నే అనుకరిస్తూ టీచర్స్ చెప్పే మాటలను గుర్తుకు పెట్టుకుంటారని అందుకే ప్రతి పిల్ల వాడి జీవితంలో రోల్ మోడల్ గా టీచర్స్ ఉంటారని అలాంటి టీచర్స్ ఎంతో మంది ఉన్నారని వారందరికీ పాల్వంచ బ్రహ్మాకుమారీస్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రిన్సిపాల్ సుమతి మాట్లాడుతూ కెఎల్ఆర్ విద్యా సంస్థలు ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇచ్చిందని ఆశయాన్ని , లక్ష్యాన్ని సాధించడానికి ఇక్కడి ఉపాధ్యాయులు పని చేస్తున్నారని కెఎల్ఆర్ విద్యా సంస్థల గురించి పెద్దగా పరిచయ అవసరం లేదని తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఒక్కరికి తెలుసు ఇలాంటి సంస్థలో పని చేయడం మా అదృష్టమని సుమతి తెలిపారు.బ్రహ్మాకుమారి పద్మజ మా స్కూల్ కు వచ్చి మమ్మలని సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.రాజయోగ టీచర్ పద్మజని సన్మానం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు

చైర్మన్ గారికి కృతజ్ఞతలు

ఈ అవకాశం కల్పించిన ఛైర్మెన్ నాగమణి గారికి కృతజ్ఞతలు తెలిపిన రాజయోగిని బ్రహ్మాకుమారి పద్మజఈ కార్యక్రమంలో పిల్లలు నృత్యాలతో అలరించారు. ఆకట్టుకున్న విద్యార్థి యొక్కసర్వేపల్లి రాధకృష్ణ వేశాదారణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పేద ప్రజల కోసం ప్రతి ఆదివారం ద్వారావతి ఉచిత వైద్య సేవలు ద్వారా ఉచితంగా మందులు...




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వన్ టౌన్ ఆంజనేయస్వామి. వాగు సెంటర్ దగ్గర.. మధ్యతరగతి కుటుంబాలందరూ ఈ అవకాశాన్ని,వినియోగించుకోగలరు. ప్రతినిత్యం ప్రజా సేవా కార్యక్రమాల కోసమే మీ ద్వారావతీ ఫౌండేషన్.... ఈ సమాచారం అవసరం అయిన వారికి తెలియజేయండి. అది కూడా సేవలో భాగమే. కనీసం మందులు కూడా కొనుక్కోలేని పేద ప్రజల కోసం ప్రతి ఆదివారం ద్వారావతి పౌండేషన్ .ఆదివారం ఉచిత వైద్య సేవలు ద్వారా ఉచిత ఓపి మరియు ఉచిత మందుల అందిస్తూ వైద్య సేవలు నిర్వహిస్తున్నాము.వాగు సెంటర్, స్టేట్ బ్యాంక్ ఆపోజిట్ రోడ్డు, విజయవాడ మరియు తిరువూరు రోడ్డు, విక్టోరియా టౌన్ హాల్, నూజివీడు నందు ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు ఈ వైద్య సేవలు నిర్వహించబడును. కావున ఆరోగ్యరీత్యా బాగోలేనటువంటి మధ్యతరగతి కుటుంబ సభ్యులు ఈ వైద్య సేవ సెంటర్ కి వచ్చి డాక్టర్ చే చూపించుకొని మందులు ఉచితంగా తీసుకోగలరు..... సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9908881883 దూరావతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్ కుమార్...

## అంబెడ్కర్ చౌక్ మహా గణనాథుని సన్నిధిలో కుంకుమార్చన



సిద్దిపేట జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్06 ,(హుస్నాబాద్ నియోజకవర్గం / కోహెడ మండలం ) హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో స్థానిక అంబెడ్కర్ చౌరస్తాలో అంబెడ్కర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద మంగళవారం రోజు కుంకుమార్చన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడిశెట్టి రాజు హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై తప్పక ఉంటుందన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న పిడిశెట్టి రాజుని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అంబెడ్కర్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అరవింద్ ,దినేష్ కార్తీక్ ,వేణు గోపాల్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ ఎత్తున రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు



పల్నాడు జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: వినుకొండ మండలం గోనుగుంట్ల వారిపాలేం లోని రైస్ మిల్లు లో విజిలెన్స్ అధికారులు దాడులు, అక్రమంగా ఉన్న సుమారు ఎనిమిది వందల బస్తాల రేషన్ బియ్యం గుర్తింపు, ఆటో ల్లో తీసుకుని వచ్చి రైస్ మిల్లులో దిగుమతి చేస్తున్న రేషన్ బియ్యం, కనీసం ప్రభుత్వ గోతాలు కూడా మార్చకుండా అక్రమ రవాణా చేస్తున్న రేషన్ మాఫియా దారులు. రైస్ మిల్లు కి భారీ ఎత్తున రేషన్ బియ్యం తరలిస్తున్న దళారుల లేక. ఎఫ్ సి ఐ గోడం అధికారుల. వివరాలు సేకరిస్తున్న విజిలెన్స్ అధికారులు

## లడ్డు వేలం పాట మండలంలోనే 3,60,000 వేల రూపాయలకు చేజిక్కించుకున్న అనంత గారి సుబ్బరామయ్య



పుల్లంపేట,ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట గ్రామంలో వినాయక చవితి సందర్భంగా విగ్నేశ్వర సేవ సంఘము ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగింది లడ్డు వేలం పాటలో అనంతగారి సుబ్బరామయ్య 3,60,000 రూపాయలతో దక్కించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చేతిలో నిలబడిన ఈ లడ్డు వేలంపాటలో దక్కించుకోవడం నాకెంతో ఆనందంగా ఉంది అయితే ఈ లడ్డు మా ఇంటికి తెచ్చుకోవడం వల్ల మా కుటుంబానికి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు కలుగుతాయని ప్రతి పని జయం కలుగుతుందని నాకు ఆ దేవుడి మీద నమ్మకం అందుకే మూడు లక్షల అరవై వేల రూపాయలు అయినా నేను ఆనందంగా వేలంపాట దక్కించుకునేందుకు పోటీ పడ్డాను అనంతరం కుటుంబ సభ్యులు కోలాహలంతో ఇంటికి బయలుదేరారు అంతేకాకుండా వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలతో వారి స్వగృహం వరకు ఆనందోత్సాహాల నడుమ గ్రామ పెద్దలు గణేశుని భక్తులు సాగనంపారు

## నగరపంచాయితీ వాహనాలను తనిఖీ చేసిన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వెహికల్ కండిషన్ మైలేజ్ తదితర విషయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.తానే స్వయంగా వాహనాలను నడిపి వాటి సామర్థ్యాన్ని , వాహనాన్ని నడిపే మెళుకువలను మున్సిపల్ డ్రైవర్ లకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ వాహనాలను వర్కింగ్ కండిషన్ పరిశీలించి, మరమ్మతులు అవసరం ఉంటే త్వరితగతిన చేయించి పారిశుద్ధ్య పనులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ వెహికల్ ఇంచార్జీ ఆనందబాలసుబ్రహ్మణ్యానికి ఆదేశించారు. అనంతరం నగరములో పారిశుద్ధ్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు. అనంతరం నగరంలోని పలు వార్డులో పర్యటించి శానిటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

## ఏఆర్ ఎస్ఐకి వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ ప్రశంసాపత్రం అందజేసిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్



కర్నూలు,ప్రజాపాలన ప్రతినిధి: ఆర్ముడు రిజర్వుడు హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తున్న ఎఆర్ ఎస్సై ఎస్. సత్తార్ ( ఏఆర్ఎస్ఐ-549) ను వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. జిల్లాలో వీఐపీల ఎస్కార్ట్ లు, ఖైదీల ఎస్కార్ట్ లు, గార్డ్స్ చెకింగ్ డ్యూటీ లు ,ఫ్యాక్షన్ గ్రామ బందోబస్తు , గుంటూరు, విజయవాడల లో ముఖ్యమైన విఐపీల బందోబస్తు విధుల్లో అంకితభావంతో చేసిన కృషికి ఎఆర్ ఎస్సై ను జిల్లా ఎస్పీ అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ ను గుర్తించి , ప్రోత్సాహకంగా అవార్డులను అందజేస్తే వారిలో మరింత ఉత్సాహం పెరిగి, ఇంకా నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని, వారిని మరింత చైతన్యవంతుల్ని చేసే ఉద్దేశ్యంతో జిల్లాలో బెస్ట్ వీక్లీ పర్ఫార్మెన్స్ ప్రశంసా పత్రాలను పోలీసు సిబ్బందికి అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ మంగళవారం తెలిపారు. పోలీసు సిబ్బందిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఇలాంటి అవార్డుల ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న ఎఆర్ ఎస్సై ఎస్. సత్తార్ ( ఏఆర్ ఎస్ఐ -549) జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు.

## అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి: :నటసింహం నందమూరి బాలకృష్ణ ముద్దుల తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ పుట్టినరోజు వేడుకలను ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక శ్రీనివాస థియేటర్ నందు నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మోక్షజ్ఞ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అభిమానులకు కేక్ స్వీట్ అందజేశారు. ఈకార్యక్రమంలో అభిమానులు హొటల్ చంద్ర, మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్,రమేష్,తెలుగు రాముడు, వాల్మీకిరాజు,వీరేష్, రంగస్వామి చౌదరి,గుడికల్ రాముడు, గిడ్డయ్య,ఉసేని, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించుట ఎలా..?



ప్రజాపాలన ప్రతినిధి: ఇమ్మాన్యుయేల్ లిటిల్ ఏంజెల్స్ స్కూల్ నందు టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రలయోలా కాలేజీ ప్రొఫెసర్, ప్రముఖ సైన్స్ రచయిత పర్యవరణ వేత్త డా.తుమ్మల శ్రీకుమార్ విచ్చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ గురువుల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఇలాంటి మారుమూల ప్రాంతంలో పేద విద్యార్థులకు ఒక కార్పోరేట్ స్థాయి అందిస్తున్నందుకు గానూ అవినాష్‌ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాజీ హసన్ బాష జన్మదిన వేడుకలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆహ్వాన కమిటి సభ్యులు హాజీ హసన్ బాష జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. టీడీపీ జాతీయ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఆఫీస్ ఇన్ ఛార్జ్, శాసనమండలి సభ్యులు అశోక్ బాబు, దొరబాబు, ఎన్ ఆర్ ఐ రాజ్ శేఖర్, బుచ్చి రాంప్రసాద్, పర్చూరి కృష్ణ, నరేంద్రగారు, హర్ష, హెచ్ ఆర్ డీ సెక్షన్ మొత్తం ఆఫీస్ సభ్యులందరు హాజీ షేక్ హసన్ బాష గారికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారందరికి హసన్ బాష ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఈయన హజ్ కమిటి మెంబర్ గా ఉత్తమ సేవలు అందించారు. ఆ సేవలను గుర్తించి నేడు రాష్ట్ర టీడీపీ ఆహ్వాన కమిటి మెంబర్ గా నియమించడం జరిగింది. ఇది నాకు దేవుడిచ్చిన అదృష్టంగా భావించి.. 2024 లో మళ్లీ నారా చంద్రబాబునాయుడును సీఎంగా చూడాలని ఆ అల్లాతో దువా చేయుచున్నానని హసన్ బాష తెలిపారు.

## మండెపూడి చటర్జీ డివిజన్లో అభివృద్ధి కోసమే పర్యటిస్తున్నాం: వెలంపల్లి




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ కార్పొరేటర్ చటర్జీ 37వ డివిజన్ లో గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని సామరంగ్ చౌక్ మెడికల్ మార్కెట్ మరియు తదితర ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. వ్యాపారస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ..ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ . స్థానిక వ్యాపారస్తులు ఇతర డివిజన్ల కార్పొరేటర్లు,వివిధ కార్పొరేషన్ల.చేర్మెన్లు,డైరెక్టర్లు,పార్టీ నాయకులూ, కార్యకర్తలు.. నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పాత ప్రభుత్వ ఆసుపత్రిలో కూర్చోడానికి కుర్చీలు లేక.. గర్భిణీ స్త్రీల ఇబ్బందులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: పాత ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలుపడరాని పాటు పడుతున్నారు. ఆసుపత్రికి రావాలంటేనే భయం భ్రాంతులకు గురవుతున్నారు..... సంబంధిత అధికారులు పట్టించుకోని గర్భిణీ స్త్రీలకు తగిన ఏర్పాటు చేయవలసిందిగా గర్భిణీ స్త్రీల ఆవేదన....... ఆస్పత్రికి వచ్చాక ఓపి చీటీ కోసం గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఓపి చీటీ దొరికిన తర్వాత డాక్టర్ వద్దకు వెళ్లి తమ సమస్యను తెలుపుకునేందుకు గంటల తరబడి నిలబడాల్సి పరిస్థితి నెలకొంది. అనంతరంపరీక్షలు చేయించుకునేందుకు పరీక్ష కేంద్రం వద్ద క్యూ లైన్ లో నిలబడి నుంచోవాల్సి వస్తుంది. కనీసం ఆసుపత్రికి వచ్చిన తర్వాత గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి కనీస వసతులు లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం డాక్టర్లకు కానీ అధికారులకు అని గర్భిణీ స్త్రీలను చూస్తూ వెళుతున్నారే తప్ప వారికి కనీస వసతులు కల్పించాలని అవగాహన లేకపోవడం బాధాకరమని గర్భిణీ స్త్రీలు వాపోతున్నారు.

## చనిపోయేదాకా మాకు న్యాయం జరగదా?: అగ్రిగోల్డ్ బాధితులు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం జగన్ ఇచ్చిన హామీని మరిచిపోయారంటూ అగ్రిగోల్డ్ బాధితులు ఆందోళనకు దిగారు. అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో ఆక్రందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విజయవాడ వచ్చిన అగ్రిగోల్డ్ బాధితులు జగన్ సర్కార్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు."అధికారం చేపట్టిన వారంలో మాకు సీఎం జగన్ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు ?10లక్షలు సాయం చేస్తామన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అటాచ్ చేసి వారి అధీనంలో ఉంచుకున్నారు. చనిపోయేదాకా మాకు న్యాయం జరగదా?" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.



## స్టార్ హీరోల క్రేజీ

## ప్రాజెక్ట్స్ పై అనిశ్చితి నెలకొందా..?



కరోనా పాండమిక్ టైంలో స్టార్స్ అంతా ఇంటికే పరిమితమైనా.. ఈ విరామం వారికి బాగానే కలిసొచ్చింది. కొత్త కథలు వినడానికి సరికొత్త కాంబినేషన్లు సెట్ చేసుకోడానికి ఉపయోగపడింది. ప్రతీ హీరో కూడా రెండు మూడు స్క్రిప్ట్స్ ని రెడీ చేసి పెట్టుకున్నారు. టాలీవుడ్ స్టార్స్ అందరూ రెండు మూడేళ్ళ వరకూ ఖాళీగా ఉండరని అనిపించింది. అయితే అధికారికంగా ప్రకటించిన ప్రాజెక్ట్స్ పై ఇప్పుడు అనిశ్చితి నెలకొందని తెలుస్తోంది. దీంతో హీరోల లైనప్ లో మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. అందరూ మారిన ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా కథలు ఎంపిక చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. దీంతో ఏ సినిమా ఎప్పుడు ఉంటుందో చెప్పలేమనే.. అసలు ఉంటుందో లేదో తెలియడం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి ఎన్నడూ లేనంత వేగంగా సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. 'గాడ్ ఫాదర్' చిత్రాన్ని రిలీజ్ కు రెడీ చేస్తున్న చిరు.. 'భోళా శంకర్' మరియు 'వాల్తేరు వీరయ్య' సినిమాల షూటింగ్స్ తో బిజీగా ఉన్నారు. ఇదే క్రమంలో వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నట్లు ప్రకటించారు. అలానే మారుతి డైరెక్షన్ లో కూడా ఓ మూవీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాదు ఓ అర డజను కథలను సిద్ధంగా ఉంచుకున్నట్లు తెలిపారు. అయితే 'ఆచార్య' సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారిన తర్వాత చిరంజీవి ఆలోచనలో మార్పులు వచ్చాయని అంటున్నారు. కథల ఎంపికలో పునరాలోచలో పడ్డారని.. ప్రస్తుతం నటిస్తున్న మూడు సినిమాల ఫలితాలను బట్టే తదుపరి చిత్రాలపై దృష్టి సారించాలని మెగాస్టార్ నిర్ణయించుకున్నారని టాక్ వినిపిస్తోంది.

## ఏ జోనర్లో.. ఏ సినిమా చేయాల్రా దేవుడా!



ఒకప్పుడు ఒక్కో హీరో ఒక్కో జోనర్ ను ఎంచుకుని ఆ రూట్లో ముందుకు వెళ్లేవారు. పల్లెటూరి బుల్లోడుగా ఫలానా హీరో బాగుంటాడు .. పట్నం చిన్నోడిగా ఫలానా హీరో బాగుంటాడని ముందుగానే ఫిక్స్ అయ్యేవారు. ఈ కారణంగానే ఒకరు యాక్షన్ హీరోగా .. మరొకరు రొమాంటిక్ హీరోగా దశాబ్దాల పాటు తమ జోరును కొనసాగించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఒక హీరో ఒక జోనర్ కి సంబంధించి రెండు సినిమాలు కూడా చేయలేని పరిస్థితి. ఒకవేళ అలాంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే ఆడియన్స్ రిజక్ట్ చేస్తున్నారు. అందువల్లనే యంగ్ హీరోలంతా ఎప్పటికప్పుడు తమ జోనర్లు మార్చుకుంటూ వెళుతున్నారు. తాము కొత్తగా కనిపించడానికీ .. కథ కొత్తగా అనిపించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. కథా కథనాలు కొత్తగా ఉన్నాయనుకుంటే కొత్త దర్శకులకు అవకాశం ఇవ్వడానికి ఎంతమాత్రం వెనుకాడటం లేదు. అయితే ఏ హీరో ఎన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఫ్లాపుల వల నుంచి మాత్రం తప్పించుకోలేకపోతున్నారు. ఒక హిట్ వచ్చిన ఆనందాన్ని పూర్తిగా పొందేలోగా ఫ్లాపు పడుతున్నవాళ్లు కొందరైతే వరుస ఫ్లాపులతో ఉక్కిరిబిక్కిరవుతున్న హీరోలు కొందరు. 'శ్యామ్ సింగ రాయ్' సినిమాతో హిట్ అందుకున్న నాని ఆ తరువాత మరో ప్రయోగంగా 'అంటే .. సుందరానికీ' సినిమా చేశాడు. కానీ ప్రేక్షకులు పరాజయాన్ని పట్టుకొచ్చి ఆయన చేతిలో పెట్టారు. ఇక తన ప్రతి కథ కొత్తగా ఉంటుందంటూ చెబుతూ వస్తున్న శర్వానంద్ ఖాతాలో ఇప్పటికీ అరడజను ఫ్లాపులు నమోదు అయ్యాయి. జోనర్లు మార్చుకుంటూ వస్తున్న ఆయనకి ఫ్లాపుల బాధ తప్పడం లేదు. ఇక నితిన్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఏ జోనర్ నుంచి ఏ కథను ఎంచుకున్నా పరాజయాలు ఆయనను వెంటాడుతూ వస్తున్నాయి.

# సలార్ గురించి టాప్ సీక్రెట్ లీకైందే?



డూప్ అనే మాట ఇప్పుడు చాలా రేర్ గా వినిపిస్తుంది. సన్నివేశాలు వాస్తవికంగా ఉంటటం కోసం రియలిస్ట్ క్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడానికే హీరోలంతా సిద్ధంగా ఉంటున్నారు. అందులో ఎంత కష్టమున్నా సరే? తగ్గదేలే అంటున్నారు. అవసరమైతే బాడీ లుక్ కోసమే కొన్ని నెలలు సమయం కేటాయిస్తున్నారు. ఆ రకంగా ది బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వడం కోసం హీరోల వంతు శ్రమిస్తున్నారు. అవసరం మేర అక్కడక్కడ మాత్రమే డూప్ కి ప్రయార్టీ ఇస్తున్నారు. అయితే పాన్ ఇండియా చిత్రం సలార్ లో డూప్ కి ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అని వార్యకారణాలు సహ ప్రభాస్ ట్రాన్సఫర్మేషన్ లో కొన్ని రకాల టెక్కిలు ఇబ్బందులు ఎదురవ్వడంతోనే దర్శకుడు ప్రశాంత్ నీల్ డూప్ తోనే కొన్ని సన్నివేశాల్ని షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ప్రభాస్ ఎదురుగా ఉండగా ప్రశాంత్ కి ఎందుకంత ఇబ్బంది అంటే? ప్రభాస్ ఒకే సారి వేర్వేరు సినిమాలు చేయడం వల్ల ఇలాంటి సమస్య తలెత్తుతుందని వెలుగులోకి వస్తుంది. ప్రభాస్ సలార్ తో పాటు ప్రాజెక్ట్...ఆదిపురుష్ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆది పురుష్ షూటింగ్ పూర్తయినప్పటికీ వివిధ పనులపై ముంబై వెళ్లి రావడం తో డైట్ లో మార్పులొస్తున్నాయి. ఫలితంగా బాడీలో ఛేంజెస్ కనిపిస్తున్నాయి. ఇక ప్రాజెక్ట్-కె...సలార్ రెండు భిన్నమైన సినిమాలు. దీంతో రెండు సినిమాలకు తగ్గట్టు బాడీని ట్రాన్సఫర్మేషన్ చేయాల్సి వస్తుంది. ఒక పాత్ర కోసం అధిక బరువుతో ..మరో పాత్రం లెస్ వెయిట్ తో షూట్ లో పాల్గొనాల్సి వస్తుంది. ఆ రకంగా డైట్ ని బ్యాలెన్స్ చేయడం ఇబ్బంది కరంగా మారిందిట. ఇలా అయితే సలార్ షూటింగ్ పూర్తిచేయడం ఇప్పట్లో సాధ్యమయ్యే పని కాదని ప్రశాంత్ నీల్ ప్రభాస్ కి డూప్ ని సిద్దం చేసి కొన్ని క్లోజప్ షాట్స్ ని డూప్ తోనే చిత్రీకరిస్తున్నట్లు సమాచారం అందుతోంది. డార్లింగ్ కి డూప్ పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో సెట్ లో ఎలాంటి ఇబ్బందులకు లేకుండా కొన్ని సన్నివేశాల్ని ప్రభాస్ లేకుండా చేసుకునే వెసులు బాటు దొరుకుతుందని తెలుస్తోంది.

## బాలీవుడ్ లో టాప్ -10లో కార్తికేయ-2!



పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అయిన కార్తికేయ-2 బాక్సాఫీస్ దుమారం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ ని సైతం యంగ్ హీరో నికిల్ సిద్దార్థ్ తనదైన శైలిలో రఫ్ఫాడించేస్తున్నాడు. 50 థియేటర్లలో రిలీజ్ అయినా వేయి..రెండు వేల థియేటరల్కు పాకిందంటే? కార్తికేయ-2 హిందీ బెల్ట్ లో ఏ స్థాయిలో విజయాన్ని నమోదు చేసిందో అద్దం పడుతుంది. కృష్ణతత్వం బేస్ మీద తెరకెక్కిన సినిమా అనూహ్యంగా ఉత్తరాది అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. స్టిల్ ఇప్పటికీ కార్తికేయ-2 థియేటర్లు హౌస్ ఫుల్ అవుతున్నాయంటే? అతిశయోక్తి కాదు. ఈ సినిమా ద్వారా హిందుత్వం ప్రభావం ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంత బలంగా ఉందన్నది అర్థమవుతుంది. తాజాగా హిందీలో కార్తికేయే -2 మరో అరుదైన ఘనత సాధించింది. హిందీ డబ్బింగ్ వెర్షన్ తెలుగు చిత్రాల్లో 'కార్తికేయ-2' టాప్ 10 లో స్థానం దక్కించకుంది. అదీ కూడా ఫైనల్ రన్ పూర్తి కాకుండా ఈ స్థానంలో నిలబడటం అన్నది సంచలనంగానే చెప్పాలి. ఇంకా చెప్పాంటే సౌత్ హీరోల సైతం నికిల్ పక్కకు నెట్టేసాడని తెలస్తోంది. ఇప్పటివరకూ వసూళ్ల పరంగా హిందీలో పదవ స్థానంలో ఉన్న కబాలి చిత్రాన్ని కార్తికేయ-2 నెట్టేసి ఆ స్థానాన్ని ఆక్రమించింది. 'కబాలీ' హిందీలో 28 కో ట్ల వసూళ్లని సాధించగా.. 'కార్తికేయ-2'..29 కోట్ల వసూళ్లతో కబాలీని క్రాస్ చేయడంతోనే ఈ రికార్డు సాధ్యమైంది. ఇంకా మాధవన్ రాకెట్రీ సైన్స్ 'ది నంబీ ఎఫెక్ట్'.. 'రాధేశ్యామ్' చిత్రాల వసూళ్లని సైతం నిఖిల్ క్రాస్ చేసాడు. ఈ నేపథ్యంలో 'కార్తికేయ-2'కి కొత్త టార్గెట్ ఫిక్స్ అయింది. పాన్ ఇండియా చిత్రం 'కేజీఎఫ్ -2' వసూళ్లని బ్రేక్ చేయడమే కనిపిస్తుంది. అయితే ఇదంత సులభం కాదు.

## వరుస ఫ్లాపుల్లోనూ రాశి ఖన్నాను వదలట్లేదుగా!



రాశి ఖన్నా.. తెలుగు తమిళ సినీ ప్రియులకు పరిచయం అవసరం లేని పేరు. ఆకట్టుకునే నటన మైమరపించే అందంతో తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా ముద్ర వేయించుకున్న ఈ భామ.. గత కొంత కాలం నుంచి వరుస ఫ్లాపుల్లో మునిగిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఢిల్లీ బ్యూటీ నుంచి చివరిగా వచ్చిన 'వరల్డ్ ఫేమస్ లవర్' 'పక్కా కమర్షియల్' 'థ్యాంక్యూ' చిత్రాలు భారీ అంచనాల నడుమ విడుదలై.. బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. ఈ చిత్రాలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాశి ఖన్నాకి నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ఆమె గ్రాఫ్ సైతం పూర్తిగా డౌన్ అయిపోవడంతో.. ఇక ఆఫర్లు రావడం కష్టమే అని చాలా మంది భావించారు. కానీ వరుస ఫ్లాపుల్లోనూ రాశి ఖన్నాను టాలీవుడ్ హీరోలు వదలి పెట్టడం లేదు. తాజాగా ఈ బ్యూటీ యంగ్ %డ% ట్యాలెంటెడ్ హీరో శర్వానంద్ కు జోడీగా నటించే అవకాశాన్ని అందుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..శర్వానంద్ హీరోగా రూపొందిన 'ఒకే ఒక జీవితం' సినిమా.. ఈ నెల 9వ తేదీన విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ ద్వారా అమల అక్కినేని రీఎంట్రీ ఇవ్వబోతున్నారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో ఈ సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమా రిలీజ్ కు ముందే శర్వానంద్ మరో మూవీని పట్టాలెక్కించాడు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

## ఓటిటిలో హాలీవుడ్ సెన్సేషన్ "ప్రే" రిలీజ్ కి డేట్ ఫిక్స్.!




హాలీవుడ్ లో ఉన్నటువంటి ఎన్నో పలు క్రేజీ కాన్సెప్ట్ చిత్రాల్లో "ప్రెడేటర్" సిరీస్ కూడా ఒకటి. హాలీవుడ్ స్టార్ హీరో ఆర్నాల్డ్ తో స్టార్ట్ అయ్యిన ఈ సిరీస్ ఇప్పటికీ కూడా ఒక సూపర్ హిట్ ఫ్రాంచైజ్ గా నిలిచింది. అయితే ఎప్పటికప్పుడు కొత్త కొత్త సినిమాలు వస్తూనే ఉన్నాయి కానీ రీసెంట్ గా వచ్చిన ఓ సినిమా అయితే ఈ సిరీస్ లో భారీ స్థాయిలో వైరల్ గా మారింది. ఆ చిత్రమే "ప్రే". అదే ప్రెడేటర్ కాన్సెప్ట్ తోనే డైరెక్టర్ ట్రాచ్ టెన్ బెర్గ్ తెరకెక్కించిన ఈ చిత్రం మొదట ఓవర్సీస్ లో రిలీజ్ అయ్యి సెన్సేషన్ గా మారింది. దీనితో ఇండియా లో రిలీజ్ కోసం అంతా ఆసక్తిగా చూడగా ఇప్పుడు దీనిపై ఫైనల్ అప్డేట్ బయటకి వచ్చింది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్ మరియు హిందీ భాషల్లో ప్రముఖ ఓటిటి యాప్ డిస్నీ ం హాట్ స్టార్ లో ఈ అక్టోబర్ 7న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. దీనితో అయితే ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఇండియన్ ఆడియెన్స్ లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది.

## డిజిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన "సీతారామం"


సీతా రామం గురించి చాలా కాలంగా ఎదురుచూస్తున్న అప్డేట్ ఇక్కడ ఉంది. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఈ రొమాంటిక్ కథలో రష్మిక మదన్న కీలక పాత్ర పోషించింది. ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్ వీడియో తన ప్లాట్‌ఫారమ్‌లో సెప్టెంబర్ 9, 2022న తెలుగు, తమిళం మరియు మలయాళంలో ప్రదర్శించబడుతుందని అధికారికంగా ప్రకటించింది. హిందీ వెర్షన్ ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతుండడంతో ప్రస్తుతానికి దాని గురించి ఎలాంటి మాటలు లేవు. ఈ చిత్రంలో సుమంత్, భూమిక, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. వైజయతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా నిర్మించిన సీతా రామం చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు.

## డైరెక్టర్ తేజ లేటెస్ట్ చిత్రం "అహింస" షూటింగ్ పూర్తి.!




టాలీవుడ్ లో రొటీన్ సినిమాలకి డిఫరెంట్ కథలతో సినిమాలు తీసే దర్శకులలో ప్రముఖ దర్శకుడు తేజ కూడా ఒకరు. అయితే ఎంతోమంది యువ హీరోలని టాలీవుడ్ కి పరిచయం చేసిన తాను తన కెరీర్ లో చిన్న బ్రేక్ తర్వాత మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేసిన తాను లేటెస్ట్ గా చేసిన చిత్రం "అహింస". యంగ్ హీరో దగ్గుబాటి అభిరాం ని హీరోగా పరిచయం చేస్తూ చేస్తున్న ఈ సినిమా ఇప్పుడు టోటల్ షూటింగ్ ని కంప్లీట్ చేసుకున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేసారు. మరి ఈ సినిమాని ఒక యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా మంచి యాక్షన్ ఎలిమెంట్స్ తో తెరకెక్కించగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇపుడు స్టార్ట్ చేసుకోనుంది. ఇక ఈ చిత్రానికి సంగీతం ఆర్ పి పట్నాయక్ సంగీతం అందిస్తుండగా గీతికా హీరోయిన్ గా నటిస్తుంది అలాగే రజత్ బేడీ, సదా, రవి కాలే అలాగే కమల్ కామరాజు తదితరులు నటిస్తున్నారు. అలాగే ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత పి కిరణ్ నిర్మాణం వహించారు.

## టొవినో థామస్ "తల్లుమాల" డిజిటల్ ప్రీమియర్ కి రెడీ!




మాలీవుడ్ లోని అత్యుత్తమ నటుల్లో టొవినో థామస్ ఒకరు. ఆగష్టు 12, 2022 న విడుదలైన అతని లేటెస్ట్ మూవీ తల్లుమాల (చైన్ ఆఫ్ ఫైట్స్) డిజిటల్ రంగప్రవేశం చేయడానికి సిద్ధంగా ఉంది. %టు% దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ దాని సామాజిక ప్రొఫైల్‌లను తీసుకుంది మరియు ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2022న దాని ప్లాట్‌ఫారమ్‌లో ప్రదర్శించబడుతుందని ప్రకటించింది. బ్లాక్ కామెడీ యాక్షన్ చిత్రంగా వచ్చిన ఈ తల్లుమాల లో కళ్యాణి ప్రియదర్శనీ కథానాయికగా నటించింది. ఈ సినిమాలో షైన్ టామ్ చాకో కూడా ఓ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రానికి ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించగా, విష్ణు విజయ్ సంగీతం అందించారు.

**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్దాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com